నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 21-11-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:82 పేజీలు:6 వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

విద్యా విప్లవం
నేతల కొంగజపం
సమాజ ద్రోహం
సోమరి తనం
సంఘంలో చిన్నతనం
శ్రమే ఉత్తమం
భరత భాగ్య
కాయరక్షక యోగ
ప్రపంచ ఖ్యాతి
దుప్పి పున్నమి
కార్తీక నదీస్నానం
దీప వందనం.
ధనికి ఉన్నీ
పేదకు గోనె సంచీ
సమ సమాజం.

– రేడియమ్
సెల్: 9291527757

శ్రీనిజాయి

మొక్కా! నిను మొలిపియ్య
కే సీ ఆర్ కాస్కో !
ఇంక నిన్ను బలిపియ్యా
నా తడాఖ చూస్కో !
అధికారం ఉన్నప్పుడు
కొల్లగొట్టి దోచావ్ !
నిద్రపోతు ఫామ్ హౌస్ లో
ఎకడెక్కడ దాచావ్ !

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

నూతన పాలక మండలి నిర్ణయాలు అద్భుతం.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

తిరుపతి, నవంబర్ 20: నూతన పాలక మండలి అద్భుతమైన నిర్ణయాలు తీసుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి శ్రీవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి ఈ అద్భుతమైన నిర్ణయాలు తీసుకున్న టీటీడీ బోర్డుకు, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రముఖ దేవస్థానాల్లో అన్యమతస్థులు ఉండటం వల్ల అనేక ఇబ్బందులు వస్తున్నాయన్నారు. అన్యమతస్తులను ప్రభుత్వ రంగంలో బదిలీ చేయాలనే నిర్ణయం శుభదాయకమన్నారు. హిందూ దేవాలయాల్లో హిందువులే విధులు నిర్వహించాలన్నారు.

అన్యమతస్తులు ఉండటం వల్ల అభిప్రాయ బేధాలు వస్తున్నాయన్నారు. తిరుమలలో రాజకీయ ఉపన్యాసాలు, ప్రసంగాలను నిషేధించడం శుభపరిణామమన్నారు.

రాజకీయ పరమైన కార్యక్రమాలు చేపడితే శిక్ష విధించేలా పాలకమండలి చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు తుంగలో తొక్కిన వారిపై ప్రివిలేజ్, దర్శన విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. కొన్ని సంఘటనలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు గతంలో దెబ్బతిన్నాయన్నారు. తిరుమల పర్యాటక కేంద్రం కాదు.. హిందూ దేవతలపై విశ్వాసం విధేయత ఉండే వాళ్లకే దర్శనం కల్పించడం హర్షణీయమన్నారు. స్థానికులకు దర్శన సదుపాయం కల్పించడం మంచి నిర్ణయమన్నారు.

25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..

-4న అఖిలపక్ష మీటింగ్..
-సభలో ప్రవేశ పెట్టాల్సిన బిల్లులపై చర్చ
-డిసెంబర్ 20వ తేది వరకు సమావేశాలు

న్యూఢిల్లీ, నవంబర్ 20:నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ఈ నెల 24న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ ఉభయసభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది.

సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది.. ఈ విషయాన్ని పార్లమెంటు వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు 'ఎక్స్'లో వెల్లడించారు. ఈ నెల 25 నుంచి మొదలయ్యే పార్లమెంట్ సమావేశాలు డిసెంబరు 20న ముగుస్తాయి. ఈ క్రమంలో పాత పార్లమెంటు భవనంలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు.

మరోవైపు శీతాకాల సమావేశాల నేపథ్యంలో పార్లమెంటులో ఏర్పాట్లను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పరిశీలించారు. ప్రభుత్వం తన ఎజెండాను ప్రతిపక్షాలకు తెలియజేయడానికి పార్లమెంటులో ఏయే పార్టీలు చర్చించాలనుకుంటున్న అంశాలపై చర్చించడానికి సమావేశాలకు ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించడం ఆనవాయితీ. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పలు కీలక అంశాలపై లోకసభ, రాజ్యసభ సభ్యులు చర్చించనున్నారు. అలాగే, పలు బిల్లులను సైతం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై జేపీసీ నివేదిక పార్లమెంట్ ముందుకు రానుంది. అనంతరం బిల్లును సభలో ప్రవేశపెడతారు. అలాగే జమిలీ ఎన్నికలకు సంబంధించిన బిల్లునూ తీసుకురావడనికి ప్రభుత్వం యోచిస్తోంది.

అభివృద్ధి పనులకు..679 కోట్లు- సీఎం రేవంత్

-మిడ్‌మానేరు భూ నిర్వాసితులకు -236 కోట్లు
-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన
-ఎల్లంపల్లి భూ సేకరణకు -5 కోట్ల కేటాయింపు
-కాళేశ్వరం ప్యాకేజీ 9పనులకు - 11.79కోట్లు
-పలు పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్..

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 20:: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సుమారు రూ.679 కోట్ల పనుల నిర్మాణాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ సేకరణకు రూ.5కోట్లు, కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులకు రూ.11 కోట్ల 79 లక్షలు విడుదల చేశారు.

రూ.236 కోట్లతో మిడ్ మానేరు రిజర్వాయర్ భూ నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

రూ.166 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల పాస్టర్ బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

వేములవాడ పట్టణంలో నూలు డిపో ప్రారంభం

రూ.47 కోట్ల 85 లక్షలతో మూలవాగు నుంచి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

రూ.42 కోట్లతో రుద్రంగి మండలంలో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన

రూ.28 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభోత్సవం

వేములవాడ పట్టణంలో రూ.కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం, రూ.4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభోత్సవం

రూ.3 కోట్ల 80 లక్షలతో వేములవాడ పట్టణంలో మురుగు కాల్వ పనులకు శంకుస్థాపన

వీర్నవల్లిలో రూ.కోటితో పి.హెచ్.సి నిర్మాణం, మేడిపల్లిలో రూ.5 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

నర్సన్న సన్నిధిలో మంత్రి శ్రీధర్‌బాబు

-అభివృద్ధి పనులపై ఆరా
-యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు
-స్వాగతం పలికిన ఆలయ ఈవో
-వేద పండితుల ఆశ్వీరచనాలు

యాదగిరి గుట్ట, నవంబర్ 20: యాదగిరి గుట్టలోని లక్ష్మీనరసింహ స్వామికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఆలయానికి వచ్చిన మంత్రికి ఆలయ కార్యనిర్వహణ అధికారి భాస్కర్ రావు స్వాగతం పలికారు.

తూర్పు రాజగోపురం ద్వారం వద్ద ఆలయ సంప్రదాయాల ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు కాందూరి వెంకటాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

మంత్రికి వేద పండితుల ఆశ్వీరచనాలు..

క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామిని తొలుత మంత్రి శ్రీధర్ దర్శించుకున్నారు. అభిషేకం అనంతరం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబుకు స్వామి వారి అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం నిర్వహించిన అనంతరం స్వామి వారి లడ్డు ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

దర్శనం అనంతరం అభివృద్ధి పనులపై మంత్రి ఆరా తీశారు. వేంచేపు మండపం ప్రాంగణంలో నుంచి ఆలయ అభివృద్ధి పనులు పరిశీలించారు. టెంపుల్ సిటీ, తులసి కాటేజ్ పనుల కోసం ఆలయ ఈవో భాస్కర్ రావుతో చర్చించారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ హనుమంతరావు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం.. 50 శాతం ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం ప్రకటించిన సర్కార్

న్యూఢిల్లీ, నవంబర్ 20: దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత రోజు రోజుకీ క్షీణిస్తోంది. బుధవారం వరుసగా మూడో రోజుకూడా కాలుష్యం క్షీణించి ప్రమాదకరస్థాయిలో కొనసాగుతోంది. ఢిల్లీ - ఎన్సీఆర్ ప్రాంతంలో బుధవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 450 కంటే ఎక్కువగా నమోదైంది. పలు ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచి మరింత ఎక్కువగానే ఉంది.

సోమవారం ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ (490) స్థాయితో పోలిస్తే మంగళవారం 460తో స్వల్పంగా మెరుగుదల నమోదైంది. ఇవాళ మరో పదిపాయింట్లు మెరుగుపడినప్పటికీ ఇంకా ప్రమాదకర విభాగంలోనే ఉంది. తీవ్ర వాయుకాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 50 శాతం మంది సిబ్బంది ఇంటి నుంచి పనిచేసే అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించింది.

'కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటి నుంచి పనిచేయాలని నిర్ణయించింది. 50 శాతం మంది ఉద్యోగులు ఇంటి నుంచి పనిచేస్తారు. దీని అమలు కోసం ఈరోజు మధ్యాహ్నం 1 గంటలకు సచివాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించనున్నాం' అని ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ తెలిపారు.

కాలుష్య కట్టడికి కృత్రిమ వర్షమే శరణ్యం

కాలుష్య తీవ్రతను నిరోధించడానికి నగర వ్యాప్తంగా కృత్రిమ వర్షం కురిపించడమొక్కటే మార్గమని ఢిల్లీ సర్కారు తెలిపింది. ఇందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరింది. సాధారణ జీవితాన్ని ప్రభావితం చేస్తున్న ఈ సంక్షోభంపై ప్రధాని జోక్యం చేసుకోవాలని అభ్యర్థించింది.

ఒరిగిన భవనం.. కూల్చివేసిన అధికారులు

హైదరాబాద్, నవంబర్ 20:గచ్చిబౌలి సిద్ధిఖ్ నగర్‌లో గత రాత్రి నుంచి టెన్షన్ పెడుతున్న భవనాన్ని కూల్చివేత ప్రారంభమైంది. బుధవారం ఉదయమే భారీ క్రేన్ 'హైడ్రా బాహుబలి'తో అక్కడికి చేరుకున్న జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులు. ఉద్రిక్త వాతావరణంలోనే తమ పనిని ప్రారంభించారు. సదరు భవనం ముందు కేవలం పదిఫీట్ల రోడ్డు మాత్రమే ఉండడంతో.. చుట్టుపక్కల మరే నష్టం జరగకుండా కూల్చివేస్తున్నారు.

ఈ ఉదయం ఆ భవనం పక్కన ఇళ్లను ఖాళీ చేయించిన అధికారులు.. బిల్డింగ్ కుంగడానికి ప్రధాన కారణమైన పిల్లర్లను పూడ్చేశారు. డీఆర్ఎఫ్ సిబ్బంది కూల్చివేతలో పాల్గొంటున్నారు. పోలీసులు, ఫైర్ సిబ్బందితో పాటు అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచారు. గుంతలు తవ్విన భవన యాజమానిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

ఇక.. ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా గుంతలు తవ్వడం వల్లే పక్కన ఉన్న భవనం కుంగిందని, అలాగే కుంగిన ఆ భవనాన్ని కూడా నిబంధనలకు లోబడి కట్టలేదని, నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని అధికారులు చెబుతున్నారు. మరోవైపు ఒరిగిన బిల్డింగ్ యాజమాని మాత్రం తమ వెర్షన్ వినిపిస్తున్నారు. "ముందస్తు సమాచారం ఇవ్వకుండానే తవ్వకాలు చేపట్టారు. సెల్లార్ గుంతలు తవ్వడం వల్లే మా బిల్డింగ్ కుంగిపోయింది. మాకు ఆ ఓనర్‌తో నష్టపరిహారం ఇప్పించాలి" అని డిమాండ్ చేస్తున్నారు.

వసుకుల లక్ష్మణ్ అనే పేరిట ఈ ప్లాట్ ఉంది. జీప్లస్ ఫోర్‌లో రెండు పోర్షన్ల చొప్పున నాలుగు ఫ్లోర్లు నిర్మాణం చేశారు. ఆ భవనంలో మొత్తం 48 మంది అద్దెకు ఉంటున్నారు. చుట్టుపక్కల ఐటీ కారిడార్‌లో పని చేసేవాళ్లంతా. మంగళవారం సాయంత్రం 7 గంటల సమయంలోనే గోడ కూలినట్లు శబ్దం వచ్చినా.. ఎవరూ పట్టించుకోలేదు. రాత్రి 8.30 గంటల సమయంలో పెద్దగా శబ్దం వచ్చి భవనం ఒరిగిపోతోందని అరుపులు వినిపించడంతో అందరూ భయాందోళనలకు గురయ్యారు. ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ఆదరాబాదరాగా కిందకు వచ్చేశారు. ఇంతలోనే మూడో అంతస్తులో ఉండే సాదిక్ హుస్సేన్ కిందికి దూకగా అతనికి తీవ్ర గాయాలయ్యాయి.

చురక

బూతులు తప్ప నీతుల
భాషఱొచ్చు ఎవరినోట
నిన్న నేడు ఎప్పుడైనా
నేతలంతా అదే బాట
దిగజారిన రాజకీయ
దినవారం ఇక కష్టం
ప్రక్షాళన చేయకుంటే
పార్టీలకే పెను నష్టం

-వేల్పుల నారాయణ
9440433475

నేటి కందం- నేటికి అందం

జీవముగల విషయములను
లావుగ నిడ-జరుపవలయు రసరమ్యముగా
భావి తరంబులు మెచ్చగ
రీవిగ ధృతిలో ప్రపంచ టీవీ దినమున్ !!

(నవంబర్ 21 ప్రపంచ టీ వీ దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

బైక్‌ను ఢీ కొట్టి ఈడ్చుకెళ్లిన బీఎండబ్ల్యూ కారు.. జర్నలిస్ట్ మృతి

న్యూఢిల్లీ, నవంబర్ 20:తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ బీఎండబ్ల్యూ కారు బైక్‌ను ఢీ కొట్టి కొంత దూరం అలానే ఈడ్చుకెళ్లింది . ప్రమాదంలో ఓ వీడియో జర్నలిస్ట్ ప్రాణాలు కోల్పోయాడు . ఈ ఘటన మంగళవారం రాత్రి చెన్నై లో చోటు చేసుకుంది.

పాండి బజార్‌కు చెందిన ప్రదీప్ కుమార్.. ప్రముఖ తెలుగు న్యూస్ ఛానెల్‌లో కెమెరామెన్‌గా పనిచేస్తున్నాడు. పార్ట్‌టైమ్‌గా రాత్రి సమయంలో ర్యాపిడో డ్రైవర్‌గానూ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి రైడ్‌లో ఉన్న సమయంలో అతడి బైక్‌ను మధురవాయల్ తాంబరం ఎలివేటెడ్ బైపాస్‌పై వేగంగా వెళ్తున్న బీఎండబ్ల్యూ కారు వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. అనంతరం అలాగే వంద మీటర్ల వరకూ ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ప్రదీప్ కుమార్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు. అక్కడ పూర్తిగా ధ్వంసమైన బైక్‌ను గుర్తించారు. ప్రమాదం జరిగిన వంద మీటర్ల దూరంలో కుమార్ డెడ్‌బాడీని గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కారు డ్రైవర్ కోసం గాలింపు చేపట్టారు.

తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షం.. ఐదు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు

న్యూఢిల్లీ, నవంబర్ 20:ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజధాని చెన్నై సహా తూత్తుకుడి, తిరునల్వేలి, తిరువారూరు, నాగపట్నం, కరైకల్ సహా పలు జిల్లాల్లో రాత్రి నుంచి ఎడతెరిపిలేని భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా ఐదు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించింది.

పరిస్థితి తీవ్రత దృష్ట్యా.. రామనాథపురం, తూత్తుకుడి, తిరునల్వేలి, తెన్కాసి, తిరువారూరు జిల్లాల్లో ఈరోజు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. మరోవైపు కన్యాకుమారి జిల్లాలోని కన్యాకుమారి, పేచిపరై ప్రాంతాల్లోనూ విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. కరైకల్‌లో పాఠశాలలు, కళాశాలలను మూసివేశారు. తూత్తుకుడిలో మాత్రం కేవలం స్కూల్స్‌కు మాత్రమే సెలవు ఇచ్చారు. కళాశాలలు యథావిధిగా కొనసాగనున్నాయి. రానున్న ఐదు రోజులు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఎఓఆ) అంచనా వేసింది. ఈ మేరకు అలర్ట్ ప్రకటించింది.

పారిశ్రామిక వాడలో అగ్నిప్రమాదం- కార్మికుడు మృతి

హైదరాబాద్, నవంబర్ 20: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరోరా పరిశ్రమలో రియాక్టర్ లో కెమికల్ మిక్స్ చేస్తుండగా అగ్ని ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో సూరారంకు చెందిన కార్మికుడు అనిల్ మృతిచెందగా, మరో ముగ్గురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉంది. కార్మికుల ను సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ కు తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న సూరారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కీవ్‌లోని ఎంబసీని ఖాళీ చేసిన అమెరికా

న్యూఢిల్లీ, నవంబర్ 20: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరింత ముదురుతున్నది. రష్యాలోని సుదూర ప్రాంతాలపై దాడికి అమెరికా సరఫరా చేసిన దీర్ఘశ్రేణి క్షిపణులు వినియోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అనుమతివ్వడం ఉద్రిక్తతలను ఒక్కసారిగా పెంచేసింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. ఉక్రెయిన్‌లోని తమ రాయబార కార్యాలయాన్ని మూసివేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది.

కీవ్ లోని అమెరికా రాయబార కార్యాలయంపై రష్యా భారీ వైమానిక దాడులకు పాల్పడే అవకాశం ఉన్నట్లు అమెరికాకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన అధికారులు వెంటనే ఎంబసీని మూసివేయాలని నిర్ణయించారు. నవంబర్ 20న దాడి జరిగే అవకాశం ఉందని తమకు కచ్చితమైన సమాచారం వచ్చిందని అమెరికా తాజాగా వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాయబార కార్యాలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించింది. అందులో పనిచేసే ఉద్యోగులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. అదేవిధంగా ఎయిర్ అలర్ట్‌లు ప్రకటించగానే కీవ్‌లోని అమెరికా పౌరులు షెల్టర్లలోకి వెళ్లిపోవాలని సూచించింది.

రష్యాలోని సుదూర ప్రాంతాలపై దాడికి అమెరికా సరఫరా చేసిన దీర్ఘశ్రేణి క్షిపణులు వినియోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అనుమతిచ్చిన విషయం తెలిసిందే. చాలా కాలంగా కోరుతున్న అనుమతి లభించడంతో ఉక్రెయిన్ దూకుడుగా వ్యవహరిస్తున్నది. అమెరికా ఇచ్చిన అనుమతితో ఉక్రెయిన్ ఏకంగా ఆరు దీర్ఘశ్రేణి క్షిపణుల్ని రష్యాపై ప్రయోగించింది. దీంతో రెండు దేశాల మధ్య యుద్ధం మరింత ముదిరింది.

రష్యాపై దీర్ఘశ్రేణి క్షిపణుల వినియోగానికి అనుమతిస్తే తమ అణు విధానాన్ని మార్చుకుంటామని, తమపై దాడిని ఉమ్మడి దాడిగా భావిస్తామని ఆ దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హెచ్చరిస్తూ వచ్చారు. ఇప్పుడు అమెరికా అనుమతివ్వడాన్ని రష్యా తీవ్రంగా పరిగణించింది. ఉక్రెయిన్‌పై అణుదాడి చేసేందుకు వీలుగా తన అణు విధానాన్ని మార్చుకుంది. ఈ మేరకు తయారుచేసిన కీలక ఉత్తర్వుపై ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంతకం చేశారు. ఏదైనా దేశం వద్ద అణ్వాయుధాలు లేకపోయినప్పటికీ అణ్వాయుధాలు కలిగిన దేశాల మద్దతుతో తమ దేశంపై దాడి చేస్తే, తమ దేశం అణ్వాయుధాలతో దాడి చేసేందుకు ఈ ఉత్తర్వు అనుమతి ఇస్తున్నది. దీంతో ఉక్రెయిన్‌పై అణుదాడికి వెనుకాడబోమని రష్యా పరోక్షంగా హెచ్చరించినట్టు అయ్యింది.

తాజా పరిణామాల నేపథ్యంలో ఇప్పటివరకు రెండు దేశాల మధ్య నడిచిన యుద్ధం ఇప్పుడు ఇతర దేశాలకు విస్తరించే ప్రమాదం కనిపిస్తున్నది. రష్యాపై దీర్ఘశ్రేణి క్షిపణులతో దాడి చేసేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతించడం, దీనిని స్పందన తమ అణువిధానాన్ని రష్యా మార్చుకోవడంతో ఐరోపాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. అమెరికా సహా నాటో దేశాలు సైతం అనివార్యంగా యుద్ధంలో భాగమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో మూడో ప్రపంచ యుద్ధం ముంచుకొస్తున్నదనే భయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో యుద్ధమే సంభవిస్తే ఎలా వ్యవహరించాలి, ఏం చేయాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి అంశాలను స్వీడన్, ఫిన్‌లాండ్, నార్వే, డెన్మార్క్ వంటి దేశాలు ప్రజలకు వివరిస్తున్నాయి.

జార్ఖండ్‌లో 5 ట్రక్కులకు నిప్పుపెట్టిన మావోయిస్టులు

రాంచీ: జార్ఖండ్‌లో ఇవాళ రెండో దశ అసెంబ్లీ పోలింగ్ జరుగుతున్నది. అయితే ఆ ఎన్నికలకు ముందే.. మావోయిస్టులు అయిదు ట్రక్కులకు నిప్పు పెట్టారు. లతేహర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెరాంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న లాత్ అటవీ ప్రాంతంలో రాత్రి 1.30 నిమిషాలకు ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. లతేహర్‌లో బొగ్గు ప్రాజెక్టు వద్ద రవాణా కోసం వాహనాలకు నిప్పు పెట్టారు. బొగ్గును ఖాళీ చేసి తిరిగి వస్తున్న ట్రక్కులకు నిషేధిత జార్ఖండ్ ప్రస్తుతి కమిటీ నిప్పు పెట్టినట్లు తెలిసింది. ఘటన పట్ల విచారణకు ఆదేశించారు. వాహనాలను దగ్ధం చేసిన కేసులో తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ కుమార్ గౌరవ్ తెలిపారు. సంఘటనా స్థలం వద్ద కరపత్రాలను వదలి వెళ్లారు. ట్యూబ్డ్ కోల్ ప్రాజెక్టు వద్ద పనులు సాగాలంటే తమతో చర్చలు జరపాలని ఆ కరపత్రంలో మావోయిస్టులు పేర్కొన్నట్లు ఎస్పీ తెలిపారు.

నేటినిజం
సాహితీ కిరణాలు
E-mail : netinijam93@gmail.com
website: www.netinijam.com

భవిత

యువతే దేశానికి భవిత
ఆకాశమే హద్దు వారి నడత
కలల సాకారమే చిరుతల లక్ష్యం
కార్యరూపతకు చూపరు అలక్ష్యం
యువతా! భవితల్లరా–
నిన్న ఆకర్షించే వాటిపై దృష్టిపెట్టకు
మిమ్ము దహించే వాటిని లక్ష్యపెట్టకు
మాదకమనే మహమ్మారి కమ్ముతుంది
ఆ మత్తులో నీ జీవనమే చిత్రవుతుంది
గమ్మత్తుగ గమ్యం మరుస్తారు
చెడు స్నేహాలకు చేరుస్తారు
సామాజిక సంబంధాలు తెంపుకొని
సన్నిహిత బంధాలను తుంచుకొని
గతితప్పిస్తుంది మీ ప్రవర్తనను
గమ్యమే లేకుండా చేస్తుంది మిమ్ములను
దేహమంతా వ్యాది గ్రస్తమౌను
జీవచ్ఛమైన తనువౌను
ఇది తెలుసుకొని మసలుకో
భావిబాట పూదారి చేసుకో
చెడునతలకు చేరువవ్వకు
మాదక మత్తును దరి రానివ్వకు
నీ జీవనం విలువలతో సాగాలి
ఈ అవనిపై ఉన్నతుడిగా ఎదగాలి
భావి భారతాన్ని విజయపథంలో నిలపాలి
సమైక్య భారతంలో
నాయకుడిగా ఎదగాలి
అజేయుడిపై గెలుపొందాలి.

–డా.శ్రీభాష్యం అనూరాధ
8790325502

ఆకలి

కథ

1974లో రాసిన కథ

"మా దొరంటే మాటలా! పదారేల్లకే పడుసుపిల్ల దగ్గర పండుకున్నాడు"

"పదేండ్లకే గుర్రం బగ్గీనడిపి ముసల్దాన్ని ముక్కలు ముక్కలు చేసిండు"

"పన్నెండేల్లకే కొరదాతో కొట్టడం నేర్చుకుండు"

"యిస్పేటాడి యిరవైవేలు ఖర్చు పెట్టిండు"

"దొర యెట్టి సేపియాలేగాని ఈ వూల్లో ఒక్కడూ తప్పిచ్చుకోలేదు"

"పెద్దొర పోయాక అంత పెద్ద బంగలాయే కానీ కూలి లేకుండా కట్టిండు"

"ఆరొందల సీసాలే తాగుతాడుగాని, మనోలె అనా కాని సార తాగడు మా బాబు"

"మా దొర కన్నుపడ్డ పచ్చటి పొలమైనా, పడుసుపిల్లైనా తప్పించుకోలేదు"

"ఖూనీ చేయించి పది నిమిషాల్లో మార్చుకొస్తాడు"

టౌను యస్.ఐ. రావుగారు రిజర్వ్ పోలీసు దళంతో మాలగూడెంలో ప్రవేశించాడు. పోలీస్ వ్యాన్ చప్పుడు విని చాలామంది పారిపోయారు. మిగిలినవారిని వ్యాన్‌లో ఎక్కించుకుని నేరుగా రమణారెడ్డిగారి బంగ్లాకు చేరాడు రావు.

ఈ మాటలన్ని రమణారెడ్డి గురించి ఆయన నమ్మక బంటు పరుశురాముడు చెప్పేవి. ఇందులో చాలావరకు నిజమనే చెప్పాలి. రెడ్డిగారి ఆజ్ఞతొ పరుశురాముడు దొమ్మీలు, కొట్టాటలు గుట్టుచప్పుడు కాకుండా చేసాడు. రెడ్డి మాల్లోల్ల మంగని మటుమాయం చేయించింది ఈయనతోనే. ఇవన్నీ చేసేందుకు రెడ్డిగారికి కావలిసిన ఆస్తి, అధికారం, పలుకుబడివున్నాయి. రమణారెడ్డంటే ఆ ఏరియాలో పెద్దమోతుబరి రైతు. లక్షాధికారి. పదిమందితో తిరిగే వాడు. పదిగ్రామాల్లో భూములున్న వాడు. నైజాంకాలంలో దొరగాను, ప్రస్తుతం పంచాయితీ ప్రసిడెంటుగాను ఆ వూళ్ళో వెలిగిపోతున్నాడు. తెల్లబట్టలు, నల్ల కళ్ళద్దాలు ధరిస్తాడు. ఎర్రగా బొద్దుగా వుంటాడు. గుబురు మీసాలు. అతనికి ఎదురు చెప్పేవాళ్ళు ఆ వూళ్ళోలేరు. అటువంటి రెడ్డిగారికి పరుశురాముడు కుడిభుజం లాంటి వాడు. శివునికి కంఠహారంలా యెప్పుడూ రెడ్డిగార్ని కనిపెట్టి తిరుగుతాడు. పరుశురాముడు నల్లగా బొద్దుగా వుంటాడు. చేయెత్తు మనిషి, కోరమీసాలు, మోకాళ్ళ వరకు ధోవతి కట్టి నెత్తికి తలపాగచుట్టి చేతిలో కర్రపట్టుకుని వీర బాహునిలా చూపరులకు భయంకరంగా అనిపిస్తాడు. అందుకే రెడ్డిగారు యింతకాలం పెంచి పోషించాడు. రెడ్డిప్రసిడెంటు కావడానికి తప పొలంలో దొంగలు పడకపోవడాన్కి రాముడే కారణం. కనపడ్డ ఆడదాన్ని అసామిని రెడ్డిగారికి అప్పజెప్పి శ్రీరాముని కి హనుమంతునిలా వ్యవహరించేవాడు. అర్ధరాత్రయినా పాముని, పగవాణ్ణి లెక్కచేయక రెడ్డిగారి ఆస్థిని రెండింతలు చేశాడు రాముడు. ఆ బంగళా, ఆ భూములు అంతా తన స్వంతం అన్నట్లు వ్యవహరించేవాడు.

అటువంటి పరుశురాముడే ఓ నలభై మంది మాలగూడెం జనాన్ని వెంట వేసుకువచ్చి రెడ్డిగారి ఇంటిముందు కూర్చున్నాడు. మాలగూడెంలో జనం ఓ వారం రోజుల నుండి ఉపవాసాలుంటున్నారు. విధి వైపరిత్యానికి గురయి పంటలు లేక పనులు లేక నానా అగచాట్లు పడుతుంటే రాముడు చూడలేకపోయాడు. ఒకటి, రెండు సార్లు రెడ్డిగార్ని కదిపి చూసాడు గూడా.

"ఓరేయ్ రాముడూ నీకవసరమైతే తీసుకెళ్ళు ఓ బస్తాగింజలు వాళ్ళందరికి ఈ కరువు రోజుల్లో యివ్వాలంటే ఇక్కడేం నిల్వల్లేవు" అన్నాడు రెడ్డిగారు.

ఆ మాటలకు రాముని గుండె తుకతుక ఉడికిపోయింది. నిజానికి రెడ్డిగారింట్లోవున్న వడ్లు నాగుకుయిచ్చి పంటలు వచ్చింతరువాత తీసుకునేవాడు. వర్షాల్లేకపోయేసరికి వాళ్ళు ఎలాపండించగలరు? ఎప్పుడివ్వగలరు? అదీగాక బజార్లో తానడిగిన ధరవస్తుంటే ఎందుకు వదులుకోవాలి. ఇంత ధర ఇక జన్మలోరాదు. అందుకే వచ్చిన వాళ్ళకల్లా గింజలు లేవనీ పంపిస్తున్నాడు. నెలరోజుల నుండి ఆయన ఇంటికి వెంకటేశ్వర సన్నిధికి వచ్చినట్లు వచ్చివెళుతూనే వున్నారు. లోగా అయితే ఇవ్వలేనివాళ్ళ భూములు కలిపేసుకునేవాడు. ఉన్న భూములే పోయేటట్టున్నాయి.

విడిచిపెట్టడమా, విడాకులివ్వడమా అని ఆలోచిస్తున్నాడు రెడ్డి. ఆ బంగళా ముందు కూర్చున్న వాళ్ళంతా రెడ్డి గారికొరడా దెబ్బలు తిన్నవాళ్ళే రాముడుతప్ప. తన పొలంలో ఏండ్ల తరబడి పనిజేసినవారే వాళ్ళ మనస్సు భయంతో వెనుకకు, పొట్టలో ఆకలి ముందుకు తోస్తుంటే జీవచ్ఛవాల్లా వున్నారు. తను గుడ్లురిమిచూస్తే ఫర్లాంగు దూరం పారిపోయే జనం, తన కొరడా ఝుళిపిస్తే ఊరువిడిచేవాళ్ళు ధైర్యంగా ఇంట్లో గరిసెలనుండి వడ్లు తీసుకెళుతున్నారు. పరుశురాముడు మనిషికి కుండెడు పంతున నలుబయి కుండలవడ్లు

నాటి తరం వారి కథలు నేటి తరానికి
కథల వంతెన

కొలిచాడు. లోపల కూర్చుని ఇదంతా చూస్తున్న గుమస్తా నీళ్లమ్రింగుతున్నాడు. రాముడు గుమస్తా దగ్గరికెళ్ళి హామీపత్రం వ్రాయమని చెప్పాడు. తమ భూములు, ఇండ్లు, పశువులు తనఖాపెట్టు కొమ్మని పత్రంలో వ్రాయమన్నాడు. ఒక నెలలో గింజలు నాగుతో సహా ఇవ్వకపోతే తమ స్థిర చరాస్థులు వేలం వేసుకునేటట్టు కూడా పూచీ యిచ్చాడు రాముడు. నలభై మంది ఆ కాగితం మీద వేలిముద్రలు వేసి బయటకు వచ్చారు. కుండెడు వడ్లతో వాళ్ళకు వెయ్యేనుగుల బలం వచ్చినట్లయింది. మృత్యువును జయించినంతగా సంతోష పడ్డారు.

అదే అరుగుమీద కూర్చునివున్న రెడ్డిగార్కి పరుశురాముడు హామీపత్రం యిచ్చాడు. అప్పటికే రెడ్డిగారి కోపం సగం దిగిపోయింది. వాళ్ళసహృదయతకు అతని మనస్సు ఆనందంతో పురకలు వేసింది. ముందే వాళ్ళడిగినపుడు గింజలు యిచ్చివుంటే మాటా మర్యాద దక్కేవి తనను తానే తిట్టుకున్నాడు. నిజానికి ఈ ఆస్తంతా ఎలా పెరిగింది? తన పొలాల్లో రాత్రనక పగలనక పని చేసి పండించిందెవరు? వాళ్ళు ఆ మాలమాదిగలే! పనిచేయ కుంటే తను మట్టికర వాల్ని వచ్చు. తనకు నాగలి అంటే తెలుసా! అసలు వడ్లెలా పండు గాయి. ఎప్పుడు నాట్లు వేయాలి? కలుపెప్పుడు తీయాలి? తెలుసా తన బుద్ధి తక్కువ తనానికి తననే నిందించుకున్నాడు.

రెండవరోజు తెలతెల వారుతు టండగా టౌను యస్.ఐ. రావుగారు రిజర్వ్ పోలీసు దళంతో మాలగూడెంలో ప్రవేశించాడు. పోలీస్ వ్యాన్ చప్పుడు విని చాలామంది పారిపోయారు. మిగిలినవారిని వ్యాన్‌లో ఎక్కించుకుని నేరుగా రమణారెడ్డిగారి బంగ్లాకు చేరాడు రావు. రెడ్డి తనకు తెల్వకుండా వచ్చిన పోలీసుల్ని చూసి విస్తు పోయాడు. రావు,రెడ్డిగార్కి నమస్కరించాడు. లోపలి నుండి రెండు కుర్చీలు తెప్పించాడు రెడ్డి. రావు తనచేతిలోని దినపత్రిక రెడ్డిగార్కి యిచ్చాడు.

"రంగాపురంలో నక్సలైట్లదాడి, ప్రముఖ నాయకుడు రమణారెడ్డి గారి ఇంట్లో దోపిడీ,రెడ్డిగారు ప్రాణాలతో బయటపడినవైనం".

పత్రికలో ఈ వార్త చూచి రెడ్డి దిగ్భ్రాంతిచెందాడు. అప్పటిగ్గాని పోలీసులు ఎందుకు వచ్చింది అర్థం కాలేదతనికి, ఎదురుగా ఉన్న వ్యాన్‌లో పరుశురాముడు, రాజయ్య, ఇంకా కొందరు కనిపించారు. అతనికి అమితమైన కోపం వచ్చింది.

"ఏమిటది"? అని పేపర్లో వార్తను రావుకు చూపించాడు రెడ్డి. టీ తాగి సిగరెట్ వెలిగించాడు ఇన్‌స్పెక్టర్ రావు.

"రెడ్డిగారూ ఇలా చేశారేంటండి. కాకితో కబురంపితే కాల్చి పారవేసేవాన్ని. తిన్నయింటి వాసాలు లెక్క పెడ్తారు ముండాకొడుకులు. రాత్రినాకు మీ ఊరి మున్సబుగారు కబురు చేసేవరకు తెలువదు. రాత్రికి రాత్రే హైద్రాబాదుకు వైర్‌లెస్ మేసేజ్ పంపించా. రాత్రే వద్దామనుకున్నాగాని వ్యాన్‌లో పెట్రోల్ లేదని తెలిసింది.

మనం రావడంతోనే బద్మాష్‌లు మాత్రం ఎదురునిల్చి మాటకు మాట జవాబిస్తుండ్రు" వ్యాన్‌లో ఉన్న పరుశురాముడ్ని చూపిస్తూ అన్నాడు రావు. ఏక బిగిన చెప్పిందంతా విన్నాడు రెడ్డి. 'ఇదంతా ఆ మున్సబుగాడు చేసిన పనే, అనుకున్నాడు. ఈ విధంగానన్నా తన ప్రతిష్టను దెబ్బతీయాలని తన ప్రత్యర్థులు చేసిన పన్నాగమేమో? రెడ్డికి అనుమానంగా తోచ్చింది.

"చూడండి ఇన్‌స్పెక్టర్ గారూ మీరే పొరబడ్డారు. ఇందులో మీ పొరపాటేమి లేదు. అంతా ఆ మున్సబుగాడు చేసిండే. నా యింట్లో దొంగతనం జరగలేదు, దోపిడీ జరగలేదు. గింజలు తీసుకెళ్ళిన వాళ్లంతా నక్సలైట్లు కారు. స్వయంగా నా పొలంలో పనిచేసే వాళ్లే వాళ్ళకు గింజలు కూడా నేనే స్వయంగా యిచ్చాను. యిదిగో వాళ్ళు రాసి యిచ్చిన హామీ

ఆ బంగళా ముందు కూర్చున్న వాళ్ళంతా రెడ్డి గారికొరడా దెబ్బలు తిన్నవాళ్ళే రాముడుతప్ప. తన పొలంలో ఏండ్ల తరబడి పనిజేసినవారే వాళ్ళ మనస్సు భయంతో వెనుకకు, పొట్టలో ఆకలి ముందుకు తోస్తుంటే జీవచ్ఛవాల్లా వున్నారు.

పత్రం" లాల్చీజేబులోని కాగితం రావుకు యిచ్చాడు. రావు ముఖం వెలవెలబోయింది. ఈయన మునుపటి రమణారెడ్డేనా? అన్న అనుమానం వచ్చింది. చేలోగడ్డికోస్తే, చెట్టుమీద కట్టే విరిస్తే, వాళ్లను పట్టికొట్టి పోలీసు స్టేషనుకు అప్పజెప్పే రెడ్డి ఇంట్లో బలవంతంగా గింజలు తీసుకెళితే దొంగతనం జరగలేదంటాడేం? అతనికేం బోధపడ్లేదు. వ్యాన్‌లో వున్న రాముని, రాజయ్యను మిగతావారిని విడిచిపెట్టాడు. "వస్తాం రెడ్డిగారూ" సమాధానం కోసం చూడకుండా వ్యాన్‌లోకి ఎక్కి కూర్చున్నాడు. పోలీసువ్యాన్ కదిలిపోయింది.

జరుగుతున్న సంగతంతా చూసిన రాముడు వచ్చి రెడ్డి కాళ్ళమీద పడ్డాడు. "చమించండి దొర" అని.

"ముందులేరా? తప్పంతా నాదే. మీరడిగినపుడు లేవనడం తప్పు...' ఏదో గొణుక్కుంటూ వెళ్లిపోయాడు.

ఈ సంఘటన చూసిన ఊరి ప్రజలు రెడ్డిగార్కి మతి భ్రమించిందని కొందరంటే, కాదు రెడ్డి గారిలో మార్పు వచ్చిందని మరికొందరన్నారు.

–మేరెడ్డి యాదగిరిరెడ్డి
9949415796

ఆ అమ్మ ఆడబిడ్డల్ని కన్నది ఆ దళిత వాడ పులకరించింది

–డా॥ కత్తి పద్మారావు
9849741695

ఆకాశం నిశ్శబ్దంగా నిద్రబోతూ వుంది
అడవిలో చెట్ల ఆకులు గాలికి జోలపాడుతున్నాయి
ఆ గిరిజన తల్లికి బిడ్డ పుట్టింది
కొండ చరియల్లో నుండి ఏదో పాట వినిపిస్తూ వుంది
కొండలన్నీ పచ్చికతో వికాసంగా వున్నాయి
సూర్యుడు ఒకసారి
ఆ పచ్చిక మీద ఒళ్ళు విరుచుకున్నాడు
జింకలు ఏదో సంతోషంతో పరుగిడుతున్నాయి
పుట్టింది ఆడబిడ్డని
పక్షులు కూకూ రవాలు చేస్తున్నాయి
అడవి నడిమిన ఒక సెలయేరుకు ప్రక్కనే వున్న
ఒక పెను వృక్షానికి పట్టిన తేనె తుట్టె నుండి
తేనె కారి ఏరును తీపి చేసింది
ఆడ బిడ్డంటే అడవికి అంత ముద్దు
ఈ నాగరిక సమాజంలో
ఏదో తల్లికి ఆడబిడ్డని తెలిసి
భ్రూణ హత్యకు పాల్పడ్డారు
పెద్ద పెద్ద కులాలు, చిన్న చిన్న బుద్ధులు
ఆ దళిత వాడలో పుట్టిన
ఆ బిడ్డ సూర్యబింబంలా వుంది
పల్లె అంతా సందడే!
ఆ బిడ్డ నాయనమ్మ పాలతాలికలు
వండి అందరికి పెట్టింది
అవును! పల్లెకు ఆడ బిడ్డంటే మల్లె తోట
పల్లెకు ఆడబిడ్డంటే చిరుజల్లు
పల్లెకు ఆడబిడ్డంటే జాజిపూల గుబాళింపు
పల్లెకు ఆడబిడ్డంటే బెల్లం బువ్వ
నిజమే! ఆడపిల్లను గుండెల మీద మోస్తున్నప్పుడు
ఎంతో భారం తగ్గిపోతుంది
అవును! ఆ పెద్ద కులాల వారు
ఆడపిల్లల ప్రియులు కారు, సంపద ప్రియులు
ధనం జనాన్ని సృష్టించేది కాదు
నీవు ఆడబిడ్డల్ని నిషేధిస్తే
నీలోని కాటిన్యం పెల్లుబుకదా!
అవును!
ఆడ శిశువు వెలుగు సంద్రం కదా!
ఆ లంబాడీలు ఆడబిడ్డను
ఎంత అల్లారు ముద్దుగా పెంచుకున్నారు
తన బిడ్డ యువతి కాకముందే ఆతల్లి
అద్దాల పావడ కుడుతుంది కదా!
ఆ బిడ్డ కొంచెం పెద్దదై గజ్జెల పట్టీలతో నడుస్తుంటే
అడవికి పూత పూస్తుంది కదా!
ఎందుకు వీరు నిరంతర అగ్ని హోత్రులవుతున్నారు
వీరి గుండెల్లో తడిలేదా!
ఎన్ని కొండలెక్కినా వీరు
మనిషిని కనుగొనలేకపోతున్నారే
నిజమే!
ఆ జఠరాగ్నిని చల్లబరచాల్సిన సవధాన్యాలను
అగ్నిలో బుగ్గి చేస్తున్నారే!
విగ్రహాలకు ఆభరణాలు
తొడిగి, తొడిగి అలసిపోతున్నారే!
ఆ చక్కని బడగ కాంత
పాలబాగంలో చంద్రుడు ఉదయిస్తున్నాడు కదా!
ఆమె కొండ చరియల మీద సాలోచనగా కూర్చుంది
ఆమె చుబుకంలోని
చిన్న చొట్టలో ఎంతో అందం వుంది
ఆ కొండల మీద
ఆమె చిన్నప్పటి నుండి గొర్రెలను మేపుతూవుంది
కర్ర భుజాన వేసుకొని
ఆ సామ్రాజ్యానికి ఆమె రాణిలా నడుస్తుంది.
ఆ తెల్ల భవనాధీసుడు మళ్ళీ పురుషుడే
నల్లవారి స్వేచ్ఛకు విఘాతం కదా!
పితృస్వామ్యం జడ విప్పుతోంది
మహిళా సాధికారతపై
ఉక్కుపాదం మోపుతున్నారు
నిజమే!
భాషా విద్వేషం పెరుగుతుంది
'కూడు' పదం 'కూడిక' నుండి వచ్చింది
ఆ పదం సామాజిక జన్యం
'బువ్వ' అనే పదములో 'ఉడికింది' అని అర్థం వుంది
'అన్నం' 'రైస్' ఇప్పుడు చాలా చలామణిలో వున్నాయి
'చల్ల' అనే పదంలో వైద్య శాస్త్రం వుంది
'మజ్జిగ' అంటే చిలికిందని అర్థం
'నెయ్యి' అని అంటే 'కాసింది' అని అర్థం
సంస్కృతీ కరణ, ఆంగ్లీకరణ
దేశీయతను దెబ్బతిస్తున్నాయి
కొందరికి నేల వాసన పడటం లేదు
'మాగాయ' అంటేనే అర్థం కావటం లేదు
వాలిగ, జెల్ల, బురద మట్ట
మన జల సంస్కృతికి నిదర్శనాలు
'నాన్న'లో వున్న ఆత్మీయత 'డాడ్'లో లేదు
'అమ్మ'లో వున్న తీపి 'మామ్'లో లేదు
భాష ఒక ఉజ్వల ప్రభాసమానం
నిజమే!
కొండల్లో కోనల్లో
ఇంకా జీవితం, భాష సజీవంగా వున్నాయి
ఆ వడ్రంగి పిట్టలో వన్నెలు
ఆ కోయిల కూతలో తియ్యదనం
ఆ చిగురాకుల్లోని మెత్తదనం
ఆ సెలయేటి ప్రవాహంలో స్వచ్ఛత
ఆ వెన్నెలలోని ఆహ్లాదం
ఇంకా అక్కడ సజీవంగానే వున్నాయి
ఇక్కడ ఒక ఆమె వెన్నెలను.....
ఆమె ఎవరు అన్నది?
నిజానికి!
ఈ కార్పోరేట్ భూతాలు
ఆ కొండకోనల్ని కబళించాలని చూస్తున్నాయి
ఇది నిజం!
ఏకలవ్యుని బాణానికి వాడి తగ్గలేదు
ఆ విల్లంబు వెదురు నుండి వచ్చింది
ఆ ఏకలవ్య పాఠశాలలో
చదువుతున్న కోయ బాలిక
ఈ దేశానికి కిరీటంగా వుంది
నిజమే!
మూలవాసులు
మూల ప్రకృతులు నశించని జీవన కృతులు
అందుకే! అసితకేశకాంబళుడు ఆనాడే చెప్పాడు
ఆ కపిలుడిని కన్న దళిత తల్లి
ఈ దేశానికి జీవన ధాతువని
ఆమె బిడ్డలుగా బ్రతుకుదాం..
ఆడబిడ్డ వికసిస్తున్న పూల వనం
ఆడబిడ్డ దేశానికి హిమవన్నగం
ఆడబిడ్డ తల్లిదండ్రికి గుండె దివ్వె
ఆ వెలుగులో నడుద్దాం.

పుస్తక సమీక్ష

తన్మయమైన "నిరాతప"

రచన ఏదయినా కవిత్వం, కథ, నవల, ఏదైనా ఒక ప్రక్రియ కావచ్చు నేడు తెలుగు సాహిత్యంలో వాటి స్థానాన్ని ఎవరు, ఎంతవరకు భర్తీ చేస్తున్నారు అనేది అంచనావేయడం కష్టంగా వుంది. ఎందుకంటే ఒక గుంపులో ఎవరు తోసుకుని ముందుకొస్తే లేదా దగ్గరదారి



చూసుకునని ముందు నిలుచుంటే వారిదే మొదటి స్థానం అన్నట్లుగా సాగుతున్న నేటి తెలుగు సాహిత్యం ఎవరిలో ఎంత ప్రావీణ్యత వుందో గుర్తించలేని స్థితిలో పడిపోయింది. ఎప్పుడైనా ఆ సంబంధింత కవి, రచయిత రచన చదివేదాకా వారేంటో గమనించలేకపోతున్నాం. ఈ విషయాన్ని నేనెందుకు ఇక్కడ ప్రస్తావిస్తున్నాను అంటే రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి గారు నాకు చాలా కాలంగా వ్యక్తిగతంగా తెలుసును. కానీ నేను వారి ఏ రచనా చదివే అవకాశం రాలేదు. నేడు నేటినిజం ద్వారా అందుకున్న మల్లీశ్వరి గారి గజల్ సంపుటి "నిరాతప' చదివాక నాకు ఎంతో ఆనందం కలిగింది. ఇంత చక్కని గజల్స్ రాసే మల్లీశ్వరిని నేను కలుస్తూనే వున్నా గుర్తించలేకపోయానా? అనిపించింది. 'నిరాతప' అనే పేరులోనే నిండైన గజల్ వినిపించింది. గజల్ ఎలా వుంటుంది అనే విషయం తెలుసుకోవాలంటే గజల్ లో కనీసం 5 షేర్లు లేదా అషార్ లు వుంటాయి. 7, 9, 11..అషార్ లూ వుండవచ్చు. ప్రతి షేర్ లో రెండు మిస్రాలు వుంటాయి. ప్రతి మిస్రా ఛందస్సు గల్గి వుంటుంది. గజల్ లో మొదటి షేర్ ను మత్ ల్, ఆఖరి షేర్ ను మఖ్ తా అంటారు. మఖ్ తాలో కవి తన తఖల్లుస్ ను ఉపయోగిస్తాడు .

'నిరాతప' అనే పదానికి కవయిత్రి రాజా వాసిరెడ్డి తెలియజేసిన అర్థం సర్వ వర్ణరాగ సింగారమైన రాత్రి. పక్షాంతాల పక్షాలతో విహరించే రాత్రి. అని అభివర్ణించారు. కానీ నేను ఈ పేరుకు నాకు తెలిసిన, నాకు అర్థమైన అర్థం మీతో పంచుకోవాలనిపించింది. 'నిరాతప' నిరంతర తన్మయత్వంలా అనిపించింది. ఈ కవయిత్రి ఎంతో తన్మయత్వంతో భావ ప్రభలను వెదజల్లారనే కనిపించింది. సాధారణంగా గజల్స్ అంటే సాధారణంగా సులువుగా అర్థమయ్యేది అని. రాగయుక్తంగా పాడుతున్నప్పుడో లేక చదువుతున్నప్పుడో ఎదుటి వ్యక్తికి సులువుగా అర్థమయ్యేది. లేదా ఒక వ్యక్తి అంటే వారికి సంబంధిత స్త్రీయో, లేక పురుషుడిపైనో అవ్యానురాజమైన అనురాగం అభివ్యక్తీకరిం చేది. కానీ మల్లీశ్వరి రచించిన గజల్స్‌లో చక్కని కవిత్వం వుండటం విశేషం. అద్భుతమైన భావవ్యక్తీకరణ వుండటం మరింత ఆసక్తికరం. గజల్ అంటే ప్రేమను గాఢంగా వ్యక్తీకరించడం. ఒకప్పుడు స్త్రీలను పురుషులు గజల్ తో అభివర్ణించేవారు. ఇపుడు ఎవరైతేనేం? అక్కడున్న సందర్భాను సారం ఎదురయ్యే పరిస్థితుల్ని అనుసరించి వ్యక్తికరించే స్థాయికి ఎదిగిందనే చెప్పాలి. కానీ వియోగం, విరహం, విషాదం వంటి త్రిగుణాత్మక రూపలావణ్యమే గజల్ అని కవయిత్రి వాసిరెడ్డి మల్లీశ్వరి తెలుపుకున్నారు. ఒకప్పటి మోహన, మల్లియలు, నేడు నిరాతప





ప్రతులకు:
రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి
ఫోన్: 98665 83907

మూడు మాత్రా చందస్సులలోనే రచించబడ్డాయి. భాషాపటుత్తములో ఏమాత్రం తీసిపోని రీతిలో సాగిన వీరి గజల్స్ ఎంతో అసాధారణంగా నాకు ఎదురయ్యాయి.

ప్రఖ్యాత కవులైన దాశరథి, సినారె, అద్దేపల్లి రచించిన ఈ గజల్ ప్రక్రియ నేడు అనేకమంది మరింత భావగర్భంగా రచిస్తున్నారు. రసరాజు, రోచిష్మాన్, కొరుప్రోలు మాధవరావు, బిక్కికృష్ణ, సముద్రాల శ్రీదేవి, రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి వరకు ఎంతో చక్కని గజల్స్ రచిస్తున్నారు. ముఖ్యంగా కవి బిక్కికృష్ణ తాను రచించడమే కాకుండా ఎందరి చేతనో గజల్స్ రాయించి, అచ్చువేయించి, వారిని చక్కని గజల్ కవయిత్రులుగా రూపుదిద్దుతున్నారు. అలా వెలువడిన గ్రంథమే వాసిరెడ్డి మల్లీశ్వరి రచించిన ఈ 'నిరాతప'. అలాగే ఒక భావానికి సరిపడా చిత్రం రూపొందించడం కూడా గొప్ప కళ. ఆ కళను అద్భుతంగా చూపిన కలిమిశ్రీ గారికి అభినందనలు. కాకుంటే ఒక కవికి ప్రోత్సాహంతో పాటు ప్రావీణ్యత కూడా వుండాలి అన్నట్లు ఈ కవయిత్రి గజల్స్ రచించడంలో ఎంతో

ప్రావీణ్యత ను చూపారు.. ఉదాహరణకు

"మెణుగురుల ముసి నవ్వుల వన్నెలెన్ని మోపిందో ఈ నిరాతప/వెల్లువౌ వెలుగు విరి విలాసమెంత పూసిందో ఈ నిరాతప'/"కలవని ఎదలు కలిసి చేసే అహం కృత వికృత చేతలెన్నో/ కరకు ఎడదల బడి ఎంత వింతగ మూసిందో ఈ నిరాతప" మనకు ప్రశాంతంగా కనిపిస్తూ, నిశ్శబ్దాన్ని వెంటపెట్టుకున్న ఒక్క రాత్రి ఎంత అనుభవిస్తుందో, ఎన్ని అమానవీయ సంఘటలను మోస్తుందో అని తెలిపే ఈ గజల్ ఎంతో ఆలోచింపజేసేలా సాగింది. రాత్రి అందంతో పాటు అమలినమైన వాస్తవం చూపింది..

"ఆశలంటి ఆకులు రెమ్మలు రెమ్మలెన్ని వీవనలై గాలి వీచినా/తీరాన్ని తాకాలనె అలలా ఏ ఆద అనుగును ఒలికించడం లేదు/ రాగాల మేళవలో కప్పురపు సారం కుమ్మరించాలనుకున్నావుగ/ మల్లీ నా మనసుకు వలచే నీవు తప్ప మరేమి కనిపించడం లేదు" అనే అరుణరాగం పాడే తీరు ఎంతో హృద్యంగా వుంది. ఇందులోని పదాలను గమనించండి.. ఏ ఆద అనుగును ఒలికించడం లేదు. ఇక్కడ ఆద అంటే సహాయం, అనుగు అంటే ప్రేమ ఇలా చక్కని ,చిక్కని పదాలతో గజల్‌ను రచించడం వీరికే చెల్లింది.

"క్షణాలెన్నో వస్తూపోతూ మనిషిని తొలిచి సురంగం చేస్తాయి/ స్వార్థ నిస్వార్థాలు మనసును నిలకడలేని పతంగం చేస్తాయి" అంటారు ఒకచోట. "రుతువుల రంగుల హంగుల్లో చిలుకు రమ్యమౌ నాదాలు ఎన్నో/ మల్లీ మనిషినవె హ్లాదాన వినోదించే మృదంగం చేస్తాయి" అని మరొకచోట వస్తూ పోతున్న అనేక క్షణాల్ని అక్షరబద్ధం చేసిన తీరు ఆకర్షణీయంగా నిలిచింది.

ఏకాంతాన ఏకాంతమై, ఏ క్షణం అశ్రువులనే, శుభ శోభాకృత శుషిరమునై, మనసు అశ్రువులను అడుగుతోంది, నీకై విరిసి వలపుతో, వెన్నెలొస్తోందంటే చాలు, రేబవలు నీకై, ప్రేమంటే రాహిత్య రణమేనా; మహిలో మోజులెన్ని, నే నీకై పూచా, నీవె నాకు కాని నాడు, జాలమంటి జాలికల వంటి శీర్షికలు చాలు అందులోని అక్షరాలు ఎంత గాఢతను కలిగి వుంటాయో తెలియడానికి.. ప్రతి గజల్ చదివి ఆనందించ దగినది. మరిన్ని గజల్స్ రచించి గజల్ స్వరూపాన్ని తమ కలం ద్వారా నిలపాలని ఆశిస్తూ...

అభినందనలు.
–శైలజామిత్ర
9290900879

తర్వాత స్థానం !

నదులకెవరు నడక నేర్పజాలరని
పూజలతో పుణ్యాలు పొందలేమని
సాధనతో నైపుణ్యం పెరుగుతుందని
అనుభవమే మనకన్నీ నేర్పుతుందని
డబ్బుతో , ప్రేమతో అన్నీజరగవనే నిజం
కొన్నాళ్ళకైనా స్వయంగా అర్థమైతుంది !
పంచభూతాలకున్న పవిత్రత ముందు
సత్యానికున్న శక్తి సామర్థ్యాల ముందు
నిజాయితీకున్న గుండెధైర్యం ముందు
అంధకారం తొలగించే చదువుముందు
కాలానికి , కర్మకున్న జ్ఞాపకశక్తి ముందు
తరగని సంపదలన్నీ తర్వాత స్థానమే !

– డా. డి. రాజేశ్
9440460490

కన్నవాళ్ళ కల

మనం విడిపోయి రెండుగా చీలిపోయాం
వేరు వేరు అస్తిత్వాలతో మిగిలిపోయాం
ఎవరి దారుల్లో వారు ప్రయాణం సాగిస్తున్నాం
ఎవరిగమ్యం వారికి తెలిసినా తెలియకున్నా.

ఒక సందర్భమేదో మనల్ని కలపాలనుకున్నా
కలిసిరాని కాలం అదికూడా కుదరనివ్వదు
అయినా నాగురించి నువ్వు నీగురించి నేను
ఆలోచనలు నిరంతరాయంగా కొనసాగిస్తాం.

ఒక్కోసారి మనసులు కలవాలనుకుంటాయి
మనసుతీరా ముచ్చట్లాడాలనుకుంటాయి
అహం పొరలు కొన్ని అడ్డుతెరలౌతుంటాయి
మనకి తెలియకుండా దూరాలు పెంచేస్తాయి.

తీరాలు వేరయినా ప్రవహించే ఒకేధారగా
భాషగానో,భావంగానో దగ్గరవాలనుకుంటూ
మది గోడలను సుతారంగా స్పృశిస్తాయి
విడిపోవటం తప్పేమో అని చెప్తున్నట్టు.

ఎదగటమూ ఒక అవసరమే అయుంటది
'ఎందుకిట్ల'యితదనే ప్రశ్న మరిచిపొమ్మంటది
కిరీటాలు,సామ్రాజ్యాలు కాదు ముఖ్యం
అభివృద్ధే కన్నవాళ్ళకల అనుకోమంటది

–డాక్టర్ చక్రపాణి యిమ్మిడిశెట్టి
9849331554

ప్రతిభా పారితోషిక పురస్కారాల

ఉందిలే మంచికాలం

అనుకున్నవి
జరగలేదని
అలమటించకు.

అనుకోనివి
జరిగాయని
హాతాశుడవుకాకు.

కష్టాలు
వచ్చాయని
కలతచెందకు.

నష్టాలు
ప్రాప్తించాయని
నిరాశపడక

గుండెను
నిబ్బరించి
దిటువుచేసుకో.

మదికి
నచ్చచెప్పి
దారికితెచ్చుకో.

మంచిరోజులు
వస్తాయని
ఎదురుచూడు.

ఎండినచెట్లు
చిగురిస్తాయని
తెలుసుకో.

చీకటినితరిమి
వెలుగు
విస్తరించక మానదనుకో.

ఆశలు
తప్పక తీరుతాయని
ప్రతీక్షించు.

కోర్కెలు
సిద్ధిస్తాయని
కాచుకోనియుండు.

పాత అనుభవాలను
మరచిపో
కొత్త అనుభూతులను తలచుకో.

చేదు
జ్ఞాపకాలను
చెడిపెయ్యి.

తీపి
కబుర్లకు
తెరతియ్యి.

-గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్
సెల్: 7981616630

"స్ఫూర్తికేతనం అంబేద్కర్"!

అతడు
వ్యక్తిగా
రూపుదిద్దుకున్న వ్యవస్థ!

శక్తిగా
మూర్తీభవించిన
మానవతావాద సంస్థ!

నేతగా
నడిపిన నాయకత్వ చేతనం!

మార్గదర్శి గా
ఉద్యమించిన దళిత కెరటం!

మేధావిగా
తను నడిచే విజ్ఞాన సర్వస్వం!

రచయితగా రచించెను
భారతీయ జీవనశైలికి సూచికైనా
రాజ్యాంగం!

వైతాళికుడిగా
జాతి నిత్యం స్మరించే
'రాంజీ' నామం!

భాగ్యోదయుడిగా
బడుగుల
'జై భీమ్' నినాదం!

అతడు
అందరి అభిమతం!
నవతరానికి స్ఫూర్తి కేతనం!
మన భారత జాతి రత్నం!
డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్!!

-కమలేకర్ శ్యామ్ ప్రసాద్ రావు
9441076632.

పాలకులపై ఎక్కుపెట్టిన మాటల తూటాలు

పుస్తక సమీక్ష

ప్రజా ఆలోచనా వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు గారు తమ జీవితంలో ఎదుర్కొన్న సమస్యలను, అనుభవాలను రంగరించి పాలకులపై మాటల తూటాలు ఎక్కుపెడుతూ "నా మాటల మూట" పుస్తకాన్ని వెలువరించారు. సామాజిక స్పృహతో.. ప్రజల పక్షాన నిలిచి, ఎంతో తపనతో, ఆవేదనతో, ఆందోళనతో మంచి పాలకుల కోసం, మంచి పాలన కోసం గోపాలరావుగారు తమ ఆలోచనలను అభిప్రాయాలను పాఠకులతో పంచుకవోడం కోసం "నా మాటల మూట" పుస్తకాన్ని ముస్తాబు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా.. చట్టబద్ధమైన మంచి పరిపాలనను పాలకుల నుండి ఆశిస్తూ రాసిన మాటలు ఇవి! ఈ "మూట" లోని మాటలు దాదాపు పాలన గురించి.. పాలకుల గురించి రాసినవే కావడం విశేషం! సమాజం లోని ప్రతి వ్యక్తి సంతోషంగా జీవిం చాలనీ.. అలాంటి వాతావరణాన్ని నిర్మించడానికి.. పాలకులకు, ప్రజలకు మధ్య వారధిగా నిలిచేందుకు.. డెబ్బది ఐదు వయసు దాటిన ఉప్పల గోపాలరావు గారు తన వంతు బాధ్యతగా, తమ అంతరంగంలో కదలాడే ఆలోచనలకు అక్షర రూపమిచ్చి అందరినీ ఆకట్టుకునే ప్రయత్నంలో వెలువరించిన పుస్తకమే "నా మాటల మూట".

సరళత్వానికి పెద్దపీట వేస్తూ.. సామాన్య ప్రజానీకానికి సైతం ఇట్టే అర్థమయ్యేలా ఇందలి మాటలకు రూపమిచ్చారు. ప్రతి పౌరుడు బాధ్యతగా సమాజంలో మసలుకోవాలనీ..

ప్రతులకు: ఉప్పల గోపాల రావు
బ్లాక్-15, ఫ్లాట్ నెం.107
రైయిన్‌ట్రీ పార్కు, మలేషియన్ టౌన్‌షిప్, కెపిహెచ్‌బి
హైదరాబ500 085
సెల్: 94400 53099

అందుకుగాను పాలకులు చట్టబద్ధంగా అందరు నడుచుకోవడానికి సమాజాన్ని తీర్చిదిద్దలేదనీ.. ఈ నేపథ్యంలో ప్రజల పక్షాన నిలిచి రచయిత తమ భావాలను ముక్కు సూటిగా తూటాల్లాగా ప్రకటించారు. అలతి అలతి పదాలతో అద్భుతమైన ఆలోచనలతో.. సామాజిక చైతన్యం కోసం ఆయన చేసిన ప్రయత్నం స్వాగతించదగింది. సమ సమాజం కోసం.. నిద్రావస్థలో ఉన్న జనాన్ని- పాలకులను అప్రమత్తం చేసేందుకు తమ ఆలోచనలకు అక్షర రూపమిచ్చారు. ఆధునిక అభ్యుదయవాదిగా వెలుగొందుతున్న గోపాల రావుగారు ప్రజా ఆలోచనా వేదిక అధ్యక్షులుగా కొనసాగుతూ.. అందరి మన్ననలు అందుకోవడం అభినందనీయం! ఆయన ఆలోచనలో విప్లవాదిగా కనిపించినప్పటికీ.. ఆచరణలో శాంతి కాముకునిగా అగుపిస్తారని ఇందలి రచనల వల్ల పాఠకులు అవగాహన చేసుకుంటారు. అజ్ఞానాన్ని తుంచి విజ్ఞానాన్ని పెంచేందుకు ఈ మాటల మూట'' ఎంతగానో ఉపయోగపడగలదు. సామాన్యుని స్వర పేటిక.. ఈ మాటల మూట. అక్రమార్కులు.. అక్రమార్జన పనులను ఎండగట్టేందుకు గోపాలరావు తమదైన శైలిలో మాటల తూటాలు ఎక్కుపెట్టారు. సదా సత్యాన్వేషణే ధ్యేయంగా ముందుకు సాగుతున్న గోపాల రావుగారు ప్రకటించిన ఈ గ్రంథం లోని ప్రతి మాట సందేశాన్ని మోసుకొచ్చింది. గాడితప్పిన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజల్లో ప్రజాస్వామ్య భావజాలం వెలిగించాలని కాంక్షించిన ఆయన ప్రజాస్వామ్య వ్యవస్థకు బలం చేకూర్చేది బాధ్యత గల పౌర సమాజమేనని తేల్చి చెప్పారు. ప్రజల భయాలను తొలగించే పాలన కావాలని ఆశించే ఆయన చట్టపరిధిలో సంపాదన ఉండాలని అభిప్రాయ పడ్డారు. ఇలా ప్రజలు-పాలనను సమన్వయ పరుస్తూ- వివిధ శీర్షికలతో ఇందలి ఖండికలను తీర్చిదిద్దారు. 'అవస రాలు- వనరులు విలువలు సంస్కృతి' గురించి చెబుతూ నేటి సమాజంలో అవసరాలకు వనరులకు మధ్య ఘర్షణ కొనసాగుతోందని వాపోయారు. ప్రజలు బానిసలుగా.. పాలకులను పెత్తందార్లుగా వుండే వాతావరణం ప్రజాస్వామ్య పాలనకు లక్షణమా? అని ప్రశ్నించారు.

నేటి మేధావులలో.. సమాజంలోని సమస్యలపై అవగాహనా లోపం ఉందని.. తమ ఆవేదనను వ్యక్త పరుస్తూ "అసంతృప్తి పాలన" ఖండికను రాశారు. అధ్యయనం.. విశ్లేషణ, వంటి లక్షణాలను నేటి మేధావుల్లో కొరవడిందని పేర్కొన్నారు. చీకటి పాలనకు స్వస్తి పలకాలనీ.. పాలన పండుగను తలపించాలనీ.. ప్రజాస్వామ్య ముసుగులో రాచరిక పాలన.. కొనసాగించవద్దనీ.. ఆకాంక్షిస్తూ మరికొన్ని ఖండికలను ఇందులో పొందుపరిచారు. న్యాయం కోసం.. పాలన బలాలపోటీ.. రక్షణ-భద్రత-ప్రజాసాహిత్యం.. ప్రజానాయకులు-రాజకీయం-పార్టీల పాలన.. ప్రేమ.. జ్ఞాపకాలు.. పోరాటపటిమ-మనిషి-మనసు, నిజా నిజాలు, నేనూ ఈ సమాజం.. కలలుకన్న జీవితం, మారదా? దిగులు దేవతా వంటి శీర్షికలతో వివిధ ఖండికల్లో నిక్షిప్తం చేయబడిన ఆయన ఆలోచనల్నీ ప్రజలు-పాలకుల చుట్టే తిరగడం విశేషం! ఇందలి రచనలు వచన కవితల రూపంలో ఉన్నప్పటికీ.. మినీ వ్యాస ప్రక్రియను తలపించేలా కొలువు దీరాయి. రూపం.. ప్రక్రియ. ఏదైతేనేం? సమాజహితంతో.. సామాజిక చైతన్యం కోసం రాసిన ఉప్పల గోపాల రావుగారి మాటలను చదివి వాటి సారాంశాన్ని గ్రహిద్దాం - బాధ్యతగల పౌరులుగా కొనసాగుదాం.

- దాస్యం సేనాధిపతి
సెల్:9440525544

అఖరి లేఖ

ఎటుచూసినా
ఊహకి అందని చిత్రాలు
ఎండమావిలా మారుతున్న జీవితాలు
మాటలు నేర్చిన ప్రేమలు
విషాన్ని పంచే చేష్టలు
నవ్వే పెదవులు ఏడ్చే కళ్ళు
ఎన్నో గుణపాఠాలకు గురువులు
అవుతున్నాయి నేటి తరానికి!!
ఎది సత్యమో ఎది అసత్యమో
తెలిసేలోపు ఇంటి పైకప్పు మీదపడ్డట్టు
ఆశల మీద
ప్రాణం లేని ప్రేమలేఖలను
హృదయంపై పరిచినట్టు
సుడులు తిరిగే
సముద్రపు అలల అగాధంలా
మనసు ప్రేమ ఉభిలో
చిక్కుకొని కొట్టుకుంటుంది!!
చిత్రమైన ప్రేమ కథల్లో
మాటలు కలుస్తున్నాయి
చూపులు కలుస్తున్నాయి
జీవితాలు విడిపోతున్నాయి
బ్రతుకులు భళి అవుతున్నాయి
కారణం ఏమైనా ప్రేమలు మాత్రం
కాటికి కాళ్ళు చాపేస్తున్నాయి!!
ప్రేమ తాలుకు...
కథకు మిగుతున్నాయి
జ్ఞాపకాలు మిగులున్నాయి
మనుషులు మిగలడం లేదు
అన్ని ప్రేమలు ఇంతేనా అంటే
ఒకరితో మొదలై
ఒకరితోనే అంతమయ్యే
ప్రేమ కథలు
కరువు అవుతున్నాయి!!
మాయమౌతున్న మనసులు
మారుతున్న సమాజపు తీరులు
మనిషి అపనమ్మకపు
ఎడారుల్లో తిరగనంత వరకు
లోకం తీరులో ఏ మార్పు ఉండదు
మనిషి మనసుకు మలినం
అంట్టని క్షణమే
సమాజం మారుతుంది
కొత్త దారులు వెదకడం కంటే
ఉన్నా దారుల్లో ఉత్తమైన
దారులు వేదకాలని ఆశిస్తూ,,
లోకానికి అందించే "ఆకరి లేఖ"

-లక్ష్మీ శ్రీనివాస్
9676601192

పక్షులు

కోయిల పాడే కూకూ రాగం
కోడిపుంజు కొక్కోరోకో పిలుపు
కాకి కావు కావు మనే అరుపు
నెమలి చేయు చక్కని నాట్యం
తేనెటీగ ఇచ్చు తియ్యని తేనె
చిలుక పలుకే చక్కని పలుకులు
పిచ్చుక కట్టే చిన్నని గూడు
హంస నడిచే చక్కని నడక
కొంగ చేయు ఒంటికాలు జపం
గబ్బిలం చూసే రాత్రి చూపు
ప్రకృతిలో ఉండు పక్షులు
నేర్పునెన్నో పాఠాలు
ఆచరించాలి మనమంతా
పరిరక్షించాలి పక్షులను అంతా.

-ఎం. వెంకట సుప్రజ,
7వ తరగతి,జి.ప.ఉ.పా.
నర్సింహుల పల్లి,పెద్దపల్లి జిల్లా.



గతి
పురోగతి
విజ్ఞానకాంతులతో జగతిలో ప్రశాంతి
-మిడిసిపాటుతో అధోగతి
-అచ్యుతుని రాజ్యశ్రీ, హైదరాబాదు

పుట్టదు
గిట్టదు
శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు
-శ్రీవాణి. తెనాలి.

మనం!
కనం!!
పరిస్థితులు వ్యతిరేకించినప్పుడు తెలుస్తుంది
మనిషిలోని మంచితనం!!!
-మన్నవ నాగ లలిత శ్రీదేవి విజయవాడ

ఆగకు!
వాగకు!!
జీవితంలో అన్ని కుదిరాయని కలనైనా
విశ్రవీగకు!!!
-మన్నవ సుధాకర్ కృష్ణలంక విజయవాడ

నడక
పడక
చక్కని ఆరోగ్యానికి చేయాలి తప్పక కడక
-రావెల పురుషోత్తమరావు, అమెరికా

ఊరు
పేరు
తెలిస్తేనే ఎవరైనా మన చుట్టూ చేరు.
-దోసపాటి వేంకటరామచంద్రరావు విజయనగరం

ఏకము
మమేకము
ఆరాధించుతు ఈశ్వరుని కొలిచెడి మాసము
-కార్తీకము
-అనుశ్రీ మెండు ,హైదరాబాద్

అనయము
వినయము
కష్టాలు ముంచెత్తినప్పుడు మనిషికి కావాలి
అనునయము
-సింహాద్రి వాణి, విజయవాడ.

సేద్యం
వైద్యం
వదిలేసి ప్రభుత్వం పాడుతోంది మద్యం పద్యం.
-మురళి ఎఱ్ఱాప్రగడ, పలివెల.

కలత
నలత
నడకతో, ప్రార్థనతో తప్పక తగ్గుతుంది వ్యాకులత
-శాంతమూర్తి , హైదరాబాద్

ఇస్తుంది
చూస్తుంది
నువ్వెలాంటి..విత్తునాటితే అలాంటి మొలకే
వస్తుంది
-రాయవరపు సరస్వతి
చోడవరం,అనకాపల్లిజిల్లా

అవాకులు
చవాకులు
అసంబద్ధ నిందలతో ఇతరులకు కలుగు
చికాకులు
-కాళీపట్నపు శారద, హైదరాబాద్

ఆరాధన
సమారాధన
ధ్యానంపై ఏకాగ్రత కుదరాలంటే చెయ్యాలి సాధన
-పూడిపెద్ది వెంకట సుధారమణ విశాఖపట్నం

కార్తికదీపాలు
అపురూపాలు
సర్వజనావళికి శుభాలనిచ్చి తొలిగించును కదా!
సకలపాపాలు!!
-గన్నోజపద్మావతి
మహబూబ్ నగర్.

వాదాలు
భేదాలు
పుస్తకాలకు నడిరోడ్డులు -చెప్పుల విక్రయాలకు
అద్దాలసౌధాలు
-YLNVప్రసాద్ రావు, విజయనగరం.

నమ్రత
కమ్రత
ఎదిగిన కొద్దీ ఒదగాలి అన్నది రసామృత.
-పట్నాల ఈశ్వరరావు విజయనగరం

లస్తకం,
మస్తకం,
పఠనంలో పాటవం, పాటవంతో జ్ఞానమే, పుస్తకం!
ఖిలస్తకం- విది,కర్మరి
-లింగాల యుగంధరాచారి, మదనపల్లె

ఆచరించండి
అవతరించండి
ఉమ్మడి కుటుంబాలను తెచ్చి వృద్ధ రక్షణగావించండి
-కాయల నాగేంద్ర, హైదరాబాద్

గమ్యము
వైషమ్యము
శివకేశవులు సమమే వారికి లేదు తారతమ్యము
-బెన్నూరి వనజాక్షి హైదరాబాద్

అవసరార్థం
అనవసరార్థం
సంబంధాలద్వారానే మనమెవరో తెలుసుకుంటాం
అంతరార్థం.
-కే. ఎం. కే. మూర్తి సికింద్రాబాద్

తట్టదు
పట్టదు
ఆశ జనించినంత త్వరగా అవకాశం పుట్టదు.
-బెహరా నాగభూషణరావు, గజపతినగరం

అర్పణం
తర్పణం
పితృకార్యములు సలుపుట జనుల సంస్కారమునకు
దర్పణం.
-సూర్యకళ తనికెళ్ల విశాఖపట్నం.

నిరాధారం
జలాధారం
కనిపించే చెట్టుకు కనిపించని వేళ్ళు మూలాధారం
-నెల్లుట్ల శ్రీనివాసులు చెన్నై

ఎదిరించె
అదిరించె
బ్రిటిష్ ని గుండె ఎదురొడ్డి ప్రకాశం బెదిరించె !
-కె.కె.తాయారు మదనపల్లి (చిత్తూరు జిల్లా).

రూపు
చూపు
గీతలతోనే భావాన్ని పలికించే చిత్రకారుడు
బాపు
-YLNV ప్రసాద్ రావు, విజయనగరం.

కట్టా!
చిట్టా !
దైవధ్యానంలో కోరికలు ఏకరువు పెడితే ఎట్టా?
-డా.పి.వి.రామ కుమార్ హైదరాబాద్

వగరు
అగరు
మానవత్వం లేని మనుషులకు ఎక్కువ పొగరు.
-బగ్గాం సోమేశ్వరరావు, విశాఖపట్నం.

పటారం
మిటారం
నిండు కుండ తొణకదని తెలియకే తుటారం
-అభిషేక్, హైదరాబాద్

యెదలు
చెదలు
ప్రేమ కరుణ లేని హృదయాలు
ముళ్ళపొదలు.....!!
-శ్రీమతి భారతీకృష్ణ హైదరాబాద్

ఇరుగిల్లు
పొరుగిల్లు
ఇల్లేమో మామ పేరున ఉంటుంది, అల్లుళ్లనేది
అత్తారిల్లు.
-బిక్కుమూరి రాజేశ్వర్, , నిర్మల్

సేద్యం.
చోద్యం.
ఇప్పుడు ఉండటం లేదు తీసుకోకుండా వైద్యం.
-డాక్టర్. షహనాజ్ బతుల్, హైదరాబాద్

వెతకడం
ఉతకడం
సులభం అయ్యాయి నేడు యంత్రాలతో బ్రతకడం
-ఐ సత్యనారాయణ, విశాఖపట్నం

నిబద్ధం
నియమబద్ధం
ఆయువు తక్కువైనా అయస్కాంతంలా
ఆకట్టుకుంటుంది అబద్ధం
-కోటమహంతి వెంకటరావు(కోవెరా),

ఆనాడు
ఈనాడు
నీ తల్లిదండ్రులకు దూరంగా ఉండకు ఏనాడు.
-దబ్బీరుప్రభాకర్, రాయపూర్.

రెప్పలు
మొప్పలు
నీలికన్నులో రంగుల కలలు కుప్పలు తెప్పలు
-వై.పద్మ, హైదరాబాద్

జలదరించు
పలవరించు
కలవరింతల ఊసులనుంచి తేరుకుంటే,జీవితము
పులకరించు.
-పుష్ప వేబ్బట శర్మా. భువనేశ్వరము.ఒడిశా.

మెదలాలి.
కదలాలి.
మదిలో భావం, అది మాటై. పొదలాలి.
-సురేంద్ర బాబు. బళ్ళారి.

తెలివితేటలు
మంచిమాటలు
నేటి యువతకు కలకాలం నిర్మిస్తాయి
బంగారుబాటలు
-ఆచార్య వై వి సుబ్రహ్మణ్యం, హైదరాబాద్

మరువలేనివి
తిరిగిరానివి
నీవు నీతో లేకున్నా జ్ఞాపకాలు విడువలేనివి
-ఆలేటి పరంజ్యోతి, ఖమ్మం

ఫలం
నిష్ఫలం
ఏకాగ్రతతో చేస్తేనే దక్కును మనకు పూజఫలం
-శేష శైలజ(శైలి), , విశాఖపట్నం

ఎనిమిదో స్వరం

ఏది సుస్వరం.. ఏది అపస్వరం
ఏంటో ఎటూ తేల్చుకోలేకపోతున్నాను
గాయకుడు సప్త స్వరాలు పలికిస్తే
ఆ పాటకు పట్టాభిషేకం చేస్తారు
కాసుల వర్షమే కురిపిస్తారు
అది సుస్వరమే అనుకోవాలి...
సమాజానికి ఎనిమిదో స్వరం కవిది
తన కలం బలంతో చైతన్యం రగిలిస్తే
కవితా గానానికి దక్కేది మీటరు శాలువా
మరి ఇది సుస్వరమా.. అపస్వరమా..

-శర్మ సీహెచ్.,
9440587567

నీరు

నీరు చేయకండి వృధా
అవుతుంది వృధ
నేడు కర్ణాటక
మొన్న లతూర్
ఎన్నో సజీవ సాక్షాలు
చుక్క చుక్క ఒడిసి పట్టు
నీరు సార్వత్రిక ద్రావణి
సకల జీవుల మనుగడకు
ప్రాణాదారం
నేటి అజాగ్రత్త రేపటికి ముప్పు
నేటి జాగ్రత్త రేపు తప్పు ముప్పు
నీటి పొదుపు రేపటికి మలుపు

-ఉమాశేషారావు వైద్య
9440408080

నానీలు

కుక్కల్ని పెంచుతున్నారు
అపార్ట్‌మెంట్లల్లో
అమ్మ నాన్నలు
వృద్ధాశ్రమాల్లో.

పట్టుపురుగు
గిలగిలా రావాలు
పట్టుచీరల
తళతళలు.

పెళ్ళికూతురు
తలదించుకుంది
కట్నం ఇస్తున్నందుకు
సిగ్గుపడి!

కనిపించని
అనురాగాలు
మురిపించును
మనసున మురిపాలు

- బొబ్బిలి జోసెఫ్
సెల్: 9989261991

పోరాట వెలుగు

ఒక వెలుగు నా గుండెలో ఉంది.
అది
పోరాటం వెలుగు
ప్రశ్న వెలుగు. దిక్కరణ వెలుగు.
ఇంత భయంకర చీకట్లో
ఆ వెలుగును సజీవంగా
ఉంచుతున్నాను.
నిశ్శబ్దం ఆవరించవచ్చు
శబ్దం లేకపోవచ్చు
నినాదం రాజీ పడవచ్చు
ఆయుధం దారి తప్పవచ్చు
సిద్ధాంతం నిద్దురపోవచ్చు
నిరాశ నింగి నిండా
ఆశ కొన ఊపిరిలో ఉండవచ్చు.
దేశమంటే మట్టి కాదు, జనం.
ఎవరు జనం?
ప్రశ్నించేవారు ,
ధిక్కరించేవారు ,పోరాడేవారు.
ఒక్కటయ్యే వారు.
నినాదమై నిలిచేవారు.

పాలకులు విడదీస్తారు .
జనం విడిపోరు.
చీకటిని ఉసిగొల్పి నప్పుడు
జనం వెలుగుకై పోరాడుతారు.
జనం
చీకట్లో, నక్షత్రాలు.
జనం, దేశానికి వెలుగు దివ్వెలు.
జనం, శ్రమైక జీవన సౌందర్యాలు.
జనం ,వీరులు, ధీరులు, శూరులు.
నిరాశ ఆవరించవచ్చు.
నింగి నిండా
నిశీధి అలుముకోవచ్చు.
నిశ్శబ్దం
గుడి కట్టుకోవచ్చు.
నిరాశలో
ఆశల ఆకాశముంటుంది
నిరాశలో
తూర్పు వెలుగు తొంగి చూస్తుంది.
రేపు జయిస్తామనే ఆశ ఉంటుంది.

రేపు జనాలది.
రేపు,
చీకట్లో నక్షత్రాలు మెరుస్తాయి.
వాన జల్లులలో
బంగారం కురుస్తుంది.
వాన నీటిలో
రైతు గుండె చిగురిస్తుంది.
సామాన్యుని బతుకు లో
వెలుగు నిండుతుంది
అది పోరాట వెలుగు.
అది ఐకమత్య వెలుగు.

-సిరిసిల్లా గఫూర్ శిక్షక్
9849062038

అమృత భావన

అద్భుతం కదా ఈ అవని రచన
అమోఘం ఈ సృష్టి తపన..
సంతానమంతటిని సమదృష్టి తో చూసి
భద్రంగా కాపాడే అమ్మలా
సమస్త ప్రాణి కోటిని రక్షించే
ధరణిది అమృత భావన..
పచ్చిక బయళ్ళు,
గిరి శిఖరాలు,
అరణ్యాలు,సముద్రాలు
అనంత జీవని వాహినిగా
ప్రకృతి చల్లని దీవెన...
చినుకు తాకినంతనే
పులకరించు చిగురు...
మేఘ లయల ఉరవడి లో
పల్లవించు చెరువు...
పచ్చిక, పిచ్చుక,చిన్న చీమ
గున్నెనుగు ప్రతి ప్రాణీ ముఖ్యమే..
వనవాసాలను,జలవాసాలను
మాయం చేసే మనిషి ఉనికి
ప్రమాదాల వలయమే....
పచ్చని ఊహల శృతిలో
పసందైన పందిరి వేద్దాం
జీవావరణ రక్షణ తో
భద్రమైన అడుగులు వేద్దాం...

-వెల్ముల జయపాల్ రెడ్డి
9441168976

'హైడ్రా.!"

హైడ్రా అనే సూక్ష్మజీవి బతికేది
మంచినీటి సరస్సులు చెరువుల్లో
కాపాడుతుంది పర్యావరణం.!
దానికి ఉంటాయెన్నో స్పర్శకాలు
మన హైడ్రాకుంటయి రెండే కంటకాలు
కన్నీరు లేదా పన్నీరు పారించడం!
తప్పక చేసే పొట్టతిప్పలు పోరాటం
మూసీ నదిలో ఆక్రందనల ఆరాటం
బడుగు జీవులు బతుకడమే భారం.!
నాలాను,నళ్లాలా ఇరుకు చేయడం
కుంటలు చెరువులు పూడ్చి వేయడం
కబ్జాకోరుల కబంధ కరాళ నృత్యం.!
చెరువుల్లో కాలేజీలు,కాలనీలు కట్టి
తూములకు పొడిచేరు తూట్లు
అలుగులు తవ్వి పంచుతారు పాట్లు.!
గూడు కావాలనుకోవడమే పాపం
మధ్యతరగతి వారికదే మహాశాపం
రియల్ ఎస్టేట్ ఐంది మాయాభూతం.!
అమ్ముకున్నవాడున్నాడు హాయిగా
అనుమతులిచ్చినోడి అడ్రస్ లేదు
అప్పులిచ్చిన బ్యాంకు అడుగుతుంది.!
గోడు వెళ్లబోసుకున్నా వినేటోడు లేడు
గూడు కూలిస్తే గుండెలాగుతున్నయి
జనం అడిగితే జవాబుల్లేకున్నయి.!
హైడ్రా అంటే ఓ లక్కీ డ్రాలా ఉంది
అది కొందరికేమో కొరివి దయ్యం
మరెందరికో ఔతుంది మంచి నేస్తం.!
కొన్ని అన్ని అనుమతులున్నా ఆగవు
కొందరివి ఏవీ లేకున్నా కూలవు
చివరికెవరిని మింగుతుందో హైడ్రా.!

-పెసరు లింగారెడ్డి
9010292500

'కథానిధి'

పుస్తక సమీక్ష

మన్నె లలితారాజబాపయ్య కథా సంపుటి

కవిరత్న, సాహితీ సచివ, సహస్ర కవిమిత్ర, కవి సుధ ఇత్యాది బిరుదులతో ప్రశంసనీయమైన వివిధ ప్రక్రియల రచయిత్రిగా కీర్తి పొందు తున్న, మన్నె లలితా రాజబాపయ్య ప్రథమ, ద్వితీయ బహుమతుల పొందిన 36 కథల సంపుటిగా **'కథానిధి'** ప్రచురింపచేసారు. మాన వతా పరిమళాలు గుబాళించే కథల లో రచయిత్రి సామాజిక స్పృహతో, వ్యధార్త హృదయాల యదార్థ జీవనం ప్రతిబింబింప చేసారు. ఎటువంటి సమస్యకైనా పరిష్కారం వుంటుందని, ఎప్పుడూ అమావాస్యే ఉండదని పౌర్ణ మి వెన్నెల వెలుగు కోసం ఎదురు చూడాలని సందేశం కథా రూపాలతో అందించారు. కుటుంబాల లో తల్లీ కూతుళ్లు, అత్తా కోడళ్లు, స్నేహ బాంధవ్యాలు ఎటువంటి క్లిష్టత లేకుండా అత్యంత సరళంగా ఈ కథలు చదువరులను ఆకట్టుకొంటున్నాయి. గృహిణిగా, మాతృమూర్తిగా, కుటుంబాన్ని, సమాజాన్ని సంపన్నవంతం చేయగల శ్రేయస్సు, సంక్షేమం కోసం తపించే, ఆచరించే పాత్రలు ఈ కథా సంపుటిలో పుష్పులంగా రచయిత్రి సృష్టించారు. మహిళలు వ్యవసాయం, దేశ రక్షణతో సైతం యింకా ముందుకు సాగాలని మహిళా సాధికారత అభిలషించారు. ప్రతీ కథ స్పష్ట క్లుప్తంగా మంచి సందేశాత్మకంగా ఉన్నాయి. నిస్సహాయ నిరుపేద తల్లీబిడ్డలను ఆదుకొన్న 'రెండు ప్రాణాలు', ఆడబిడ్డకు రక్షణ యిచ్చి కాపాడిన తుమ్మచెట్టు కథ 'మనిషి కన్నా మానుమిన్న', ఆపన్న హస్తంగా సమాజంలో ఎదిగిన 'అవసరమే ఆపన్న హస్తమైతే', ప్రతీ కథ వాస్తవ జీవన సంఘటనల ఆధారంగా రచయిత్రి ఇతివృత్తాలకు చక్కటి పరిష్కార మార్గాలతో కథలు నడిపించారు. కథలు, కవితలు, సమీ క్షలు, వ్యాసాలు, గొలుసుకట్టు నవలలు, బాల గేయాలు, నాటికలు, పలు కవి సమ్మేళనాలలో, కవయిత్రిగా అవధానా లలో పాల్గొన్న మన్నె (పిన్నక) లలితా రాజబాపయ్య సాహితీ సత్కృషి అభినందనీయం.



ప్రతులకు:
మన్నె లలితా రాజబాపయ్య
సెల్:7416863289

-జయసూర్య
సెల్: 9440664610

కుందేలు సమయస్ఫూర్తి

కథ

సుందరవనం అనే అడవిలో ఒక పెద్ద పులి ఉండేది. అది ఎవరే మాట చెప్పినా దానిని నమ్మేది. అది ఒకసారి వేటకు బయలుదేరింది. దానికి ఒక తోడేలు ఎదురయింది. ఆ తోడేలు పెద్దపులితో "ఓ పులి మామా! ఈ అడవిలో శశము అను కుందేలు ఉంది. అది మిక్కిలి తెలివిగలదట. మనం అందరం దాని తెలివికింద తీసి కట్టేనట. దానిని మనం గెలవలేమట. నీవు ఎవరితోనైనా పెట్టుకో! కానీ ఆ కుందేలుతో మాత్రం పెట్టుకోకు. అది నిన్ను కూడా జయిస్తానని అందరి ముందు అంటుంటే విన్నాను" అని అంది. అది విన్న పులి కోపించి " నా పరాక్రమం ముందు దాని తెలివితేటలు ఏవీ పనికిరావు" అని గర్వంగా అంది.

మరునాడు అది కుందేలు వద్దకు వెళ్లి " ఓ కుందేలా! నీ దగ్గర చాలా తెలివితేటలు ఉన్నాయని చెప్పావట . ఒక తోడేలుతో పాటు కొందరు అంటుంటే నేను విన్నాను. ఏదీ నాతోని పోరాడి గెలువు. అప్పుడు నీ తెలివితేటలకు నేను దాసోహమని అంటాను "అని అంది. అది విన్న కుందేలు "పులిరాజా! నీవెక్కడా! నేనెక్కడా! నీవు ఎవరో చెప్పిన మాటలను విని వాటిని నమ్మి ఇలా అంటున్నావు. నిన్ను నేను తెలివితేటల్లో కానీ, పరాక్రమంలో కానీ గెలవగలనా! నీవే చెప్పు. నీవు తలుచుకుంటే నన్ను ఒకే ఒక పంజాకు చంపేస్తావు. నాకు నీ పరాక్రమం సంగతి తెలియదా!" అని వినయంగా అంది. ఇంతలో కొన్ని జంతువులు అక్కడికి వచ్చాయి.

కుందేలు మాటలను విన్న పెద్దపులి కొంత శాంతించి "మాటలు కాదు. ఈరోజు ఎలాగైనా మనం పోట్లాడి మనలో ఎవరు విజేతనో ఈ జంతువుల ముందు తేల్చుకోవాల్సిందే" అని అంది. అది గమనించిన కుందేలు ఈ పులి తనను ఎలాగూ ఈరోజు వదలిపెట్టదని అనుకుంది. తర్వాత కుందేలు "పులిరాజా! నేను నీతో పోట్లాడితే నీకే అపకీర్తి కలుగుతుంది . ఎందువల్లనంటే నీవు పరాక్రమశాలివి . చిన్నదానినైన నాతోని నీవు పోట్లాడితే నీకున్న గౌరవం ఏం కాను? పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లు అవుతుంది. నేను ఓడినా, గెలిచినా అది నీకే నష్టం. ఎందుకంటే నీవు పెద్దదానివి. పైగా క్రూరమైన దానివి. నేను సాధు జంతువును. అందువల్ల ఈ జంతువులు నాతో నీవు పోట్లాడితే నిన్నే దూషిస్తాయి. నీదే తప్పని అంటూ నా మీద జాలిని చూపిస్తాయి. కావున ఇది నీకు తగదు "అని అంది.

దాని మాటలను విన్న పులి "ఔను. ఈ కుందేలు చెప్పింది నిజమే. ఎందువల్లనంటే నేను గెలిచినా 'ఆ చిన్నదానిపై గె

నవంబర్ 24 డా॥పట్టాభి కళాపీఠము 14వ వార్షికోత్సవం

ప్రజ్ఞాశాలి డా॥తూములూరి రాజేంద్రప్రసాద్

ప్రతిభ దాచినా దాగనిది. మరుగున పడనిదికూడ. 'పురుషులందు పుణ్యపురుషులు వేరయా' అని అన్నట్లు నూటికొక్కరుగా సమాజంలో తమ ప్రతిభా పాటవాలను పదుగురికి పంచుతూ అందరి చేత సెహభాష్ అనిపించుకుంటారు. మనిషి మనోవికాసానికి, మానసికోల్లాసానికి కళలు మనిషిచేతనే సృష్టించ బడ్డాయి. ఆ విధంగా మనిషిచేత కనిపెట్టబడిన కళను ఎవరైతే సాధన చేస్తారో వారు కళాకారునిగాను ఆ కళల్ని పోషిస్తూ, అభిమానిస్తూ, ప్రోత్సహిస్తూ వున్నవారిని కళాపోషకులుగా, కళాభిమానులుగా వ్యవహరిస్తారు.

ఒకే వ్యక్తి విభిన్న రంగాల్లో ప్రతిభా పాటవాలను కలిగి వుండటం అరుదైన విషయం, విశేషం కూడ. కొందరు వృత్తిరీత్యా ప్రతిభావంతులైతే, మరికొందరు వృత్తి-ప్రవృత్తి రెండింటికీ సమపాళ్ళలో న్యాయం చేస్తూ ముందుకు సాగుతుంటారు.

అటువంటి వారిలో ఒక్కరుగా సమాజంలో గుర్తింపు పొందినవారు డా॥తూములూరి రాజేంద్రప్రసాద్. రచయితగా, కవిగా, కాలమిస్ట్‌గా, సమీక్షకునిగా, జర్నలిస్టుగా, న్యూస్ రీడర్‌గా, టి.వి.యాంకర్‌గా, యు.ట్యూబర్‌గా ఇలా ఎన్నో రంగాలద్వారా తెలుగు ప్రేక్షకుల, శ్రోతల మనోఫలకాలపై చెరగని ముద్రవేశారు.

బాల్యం: గుంటూరుజిల్లా ఊటుకూరు గ్రామంలో స్వర్గీయ తూములూరి నారాయణదాసు, వినయాదేవి దంపతులకు ఆఖరి సంతానంగా 16.04.1962న జన్మించారు. తండ్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి 1979లో పదవీవిరమణ చేశారు. తండ్రిగారు ఆనాడే ఎమ్.ఎ., బి.ఇడి. కావడంతో తండ్రినుండి వచ్చిన వారసత్వ సంపదగా, తండ్రిగారు గ్రామీణ ప్రాంతాల్లో జిల్లాలో పలుచోట్ల పనిచేయడంతో రాజేంద్రప్రసాద్‌కు ఎంతోమందితో పరిచయం ఏర్పడింది. ముఖ్యంగా గ్రామీణ ప్రజల స్థితిగతులు, ఆచార వ్యవహారాలు బాగా అవగతమయ్యాయి.

విద్యాభ్యాసం:

పెదకూరపాడు మండలం 75 త్యాళ్ళూరు గ్రామంలో పాఠశాల విద్యను పూర్తి చేసిన అనంతరం పెదనందిపాడులోని పి.ఎ.ఎస్.కళా శాలలో 1983 సం॥లో బి.ఎస్సీ పూర్తి చేశారు. అనంతరం నాగార్జున విశ్వవిద్యాలయం నుండి సోషియాలజీలో ఎమ్.ఎ. పట్టా అందుకున్నారు. మధురై కామరాజు విశ్వవిద్యాలయం నుండి (జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్) ఎమ్.ఎ. డిగ్రీ అందుకోవడం విశేషం. ఢిల్లీలోని సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ నుండి

హిందీలో డిప్లొమా, హైదరాబాద్‌లోని స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌నుండి తెలుగు, ఇంగ్లీషు భాషల్లో టైపు, హైయర్ గ్రేడులో పాసయ్యారు.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ (మద్రాసు) నుండి హిందీ టైపు హైయర్ గ్రేడులో ఉత్తీర్ణులయ్యారు. అలాగే ప్రవీణ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఢిల్లీలోని సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ నిర్వహించిన హిందీ టైపు పరీక్షలో గుంటూరు జిల్లా ప్రథమునిగా వచ్చి అందరిచేత శెహభాష్ అనిపించుకున్నారు. హైదరాబాద్‌లోని స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నుండి అగ్రికల్చర్‌లో డిప్లొమా సాధించడం మరో విశేషం.

ఉద్యోగాలు:

చదువు పూర్తయ్యాక ఒక ఉద్యోగాన్ని సంపాదించడమే కష్టం అనుకుంటున్న తరుణంలో ఏకంగా రెండు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, రెండు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొంది మిత్రులకు మార్గదర్శి అయ్యారు. పట్టుదల, దీక్ష, క్రమశిక్షణ వుంటే అసాధ్యం ఏదీ లేదని నిరూపించారు. 1983లో డిగ్రీ పూర్తయిన వెంటనే 1984లో హైదరాబాద్‌లో సెంట్రల్ టెలీగ్రాఫ్ కార్యాలయంలో టెలిగ్రాఫిస్ట్‌గా చేరారు. 1985లో కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులై హనుమాన్ జంక్షన్ సమీపంలోని రామన్నగూడెం, రామ కృష్ణాపురం. విజయవాడ సమీపం లోని పి.నైనవరం. పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేశారు.

ఆ తరువాత ఎపిపిఎస్‌సి గ్రూప్ 2 బి పరీక్షలో ఉత్తీర్ణుడై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాన్ని స్వంతం చేసుకున్నారు. 1986లో మద్రాసు లోని బిఎస్ఆర్‌బి నిర్వహించిన పరీక్షలో పాసై బ్యాంక్ ఉద్యోగానికి అర్హత సాధించారు. బిఎస్ఆర్‌బి ద్వారా ఆంధ్రా బ్యాంకుకు కేటాయించ బడి మొదటగా ఏలూరు సమీపం లోని ద్వారకాతిరుమల శాఖలో చేరారు. పిమ్మట గుంటూరు, విజయ వాడ, మచిలీపట్నం శాఖల్లో పని చేశారు.

విజయవాడ గవర్నర్ పేట శాఖలో పనిచేస్తూ 13.06.2019న స్వచ్ఛంద పదవీవిరమణ చేశారు. దాదాపు 34 సం॥లపాటు బ్యాంకు సేవలందించిన ఖాతాదారులకు సేవలందించి పై అధికారుల మన్ననలు పొందారు. ఎక్కువ సంవత్సరాలు శాఖల్లో కంచె జోనల్ కార్యాలయం, సర్వీస్ సెంటర్, బ్యాంక్ ఆఫీసు, కరెన్సీ చెస్ట్ వంటి విభాగాల్లో పనిచేయడం విశేషం.

రచయితగా:

కళాశాల విద్య సమయంలోనే రచనలు చేయడం ప్రారంభించారు. కవితలు, వ్యాసాలు, పాటలు, సమీక్షలు, పీఠికలు, నాటికలు-వంటి ప్రక్రియల్లో ప్రశంసలందుకున్నారు. ఇప్పటికి 26 పుస్తకాలు ప్రచురిం చారు. వీటిల్లో పర్యావరణం అంశంపై 10 పుస్తకాలుండటం ముదావ హం. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ అంశంపై 10 పుస్తకాలు వ్రాసిన ఏకైక వ్యక్తిగా కీర్తించబడ్డారు. ఇందుకుగాను 2012లో హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం 'జీవవైవిధ్య రక్షక్' బిరుదును, 2023లో రాష్ట్ర ప్రభు త్వం బయో డైవర్సిటీ కన్జర్వేటర్ అవార్డుతో సత్కరించింది.

సమీక్షకునిగా:

ఇప్పటికి దాదాపు 500 మంది కవులు, కవయిత్రులు రచించిన పుస్తకాలకు సమీక్షలు వ్రాశారు. ఇందుకుగాను 2015లో హైదరాబాద్‌కు చెందిన జి.వి.ఆర్. ఆరాధన కల్చరల్ అసోసియేషన్ వారిచేత ఉత్తమ సమీక్షకునిగా అవార్డు అందుకున్నారు. వీటిల్లో 100 సమీక్షలను ఎంపిక చేసి 'సమీక్షా సమీరాలు' పేరుతో 2014లో పుస్తకాన్ని ప్రచురించగా మాజీ మంత్రి శ్రీ మండలి బుద్ధప్రసాద్ ఈ పుస్తకాన్ని బందరులో ఆవిష్కరించారు. ప్రస్తుతం సాహితీకిరణం మాసపత్రికకు సమీక్షలు వ్రాస్తూనేవున్నారు. 'చిత్ర' మాసపత్రికలో సెప్టెంబరు 2012లో ఒకే సంచికలో 12 సమీక్షలు తూములూరి వ్రాసిన వాటిని ముద్రించడంవల్ల రికార్డుగా నమోదయింది.

పీఠికా లేఖకునిగా:

డా॥తూములూరి వర్ధమాన కవులను ప్రోత్సహించడంలో మేటి. కవులెవరైనా నేను కవిత్వం వ్రాస్తున్నాను అని చెప్పినప్పుడు పుస్తకంగా ముద్రించుకోండి అని సలహా ఇస్తుంటారు.

రచనలు ఎప్పుడూ సమాజానికి ఉపయోగపడాలి అంటుంటారు. ఈ క్రమంలోనే దాదాపు 60 మంది కవులకు రచయితలకు పీఠికలు వ్రాశారు. ఈ పీఠికలు పాఠకులకు చేరువ కావాలన్న సంకల్పంతో 2016లోనే 'పీఠికా సౌరభాలు' పేరుతో పుస్తకాన్ని ముద్రించారు.

కాలమిస్ట్‌గా:

విశాలాంధ్ర దినపత్రికలో 2004లో పర్యావరణం అంశంపై నాలుగేళ్ళపాటు ఆదివారం అనుబంధం పుస్తకంలో వ్యాసాలు వ్రాశారు.

ఇదే ఆయనకు పర్యావరణ రచయితగా రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తెచ్చింది. నాలుగేళ్ళ పాటు వ్రాసిన వ్యాసాలన్నింటినీ విద్యార్థులకు, అధ్యాపకులకు, పర్యావరణ ప్రేమికులకు చేరువ కావాలన్న ఉద్దేశంతో 10 పుస్తకాలుగా ముద్రించారు. ఈ అంశంపై 10 పుస్తకాలు వ్రాసిన ఏకైక రచయితగా గుర్తింపు పొందారు.

అనంతరం విశాలాంధ్ర దినపత్రి కలోనే రెండేళ్ళపాటు 'యువ తరంగం' శీర్షికన యువతలో మార్పుకోసం వ్యాసాలు వ్రాశారు. వీటన్నింటినీ కలిపి 'యువతరంగం' పేరుతో పుస్తకాన్ని ముద్రించారు. హైదరా బాద్ నుండి వెలువడే సాహితీకిరణం మాసపత్రిక, నేటిలీడర్, మల్లెతీగ మొదలైన పత్రికల్లో వ్యాసాలు వ్రాశా రు. వ్యాసకర్తగా తెలుగు పాఠకులకు సుపరిచితులే.

ఆకాశవాణి వార్తల చదువరిగా:

'ఆకాశవాణి...వార్తలు చదువుతోంది తూములూరి రాజేంద్రప్రసాద్' అంటూ ఉదయం 6.45 ని॥లకు, మధ్యాహ్నం 1.20ని॥లకు విజయవాడ ఆకాశవాణి కేంద్రం నుండి వార్తలు చదివి తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. స్పష్టమైన ఉచ్చారణ, వాచకం ఉండటంతో ఈ అవకాశం ఆయనకు దక్కింది.

దూరదర్శన్‌తో పరిచయం:

విజయవాడలోని దూరదర్శన్ (సప్తగిరి ఛానల్) ద్వారా ఎంతోమంది ప్రముఖులను, కళాకారులను ఇంటర్వ్యూ చేశారు. వ్యవసాయ విభాగం, సాంస్కృతిక విభాగంలో వారి అవసరాలకు తగ్గట్టు స్క్రిప్ట్ వ్రాసి ఇచ్చారు. నేతాజీ, మదర్ థెరిస్సా వంటి ప్రముఖులపై ప్రసంగాలు చేశారు.

అందుకున్న రికార్డులు:

వీరి సాహిత్య కృషికి ఎన్నో ప్రపంచ రికార్డులు సొంతమయ్యాయి. ఎవరెస్ట్ వరల్డ్ రికార్డు, ఎసిస్ట్ వరల్డ్ రికార్డు, వరల్డ్ ఎమేజింగ్ రికార్డు, వరల్డ్ రికార్డ్స్ ఇండియా, మిరాకిల్ వరల్డ్ రికార్డ్, బుక్ ఆఫ్ స్టేట్ రికార్డ్, లు అందుకున్నారు. 'వివాహబంధం' అనే పేరుతో కరోనా సమయంలో కేవలం 14 రోజుల్లో పుస్తకాన్ని వ్రాసినందుకు మిరాకిల్ వరల్డ్ రికార్డ్స్ వారు 'క్వికెస్ట్ రైటర్' అనే రికార్డును ఇచ్చి సత్కరించింది.

పొందిన బిరుదులు:

1995లో బెస్ట్ యంగ్ రైటర్, 2006లో విశ్వదాత, 2009లో పర్యావరణ రత్న, 2013లో సంఘమిత్ర, 2012లో ఆం.ప్ర. ప్రభుత్వం నుడి జీవవైవిధ్య రక్షక్, 2023లో ఆం.ప్ర. ప్రభుత్వం నుండి బయో డైవర్సిటీ కన్జర్వేటర్ బిరుదులు ఆయన స్వంతమయ్యాయి. 2019లో రాజమండ్రిలోని ఆచార్య రాజాజీ స్కూల్ ఆఫ్ పెయింటింగ్ వారు 'కళాసేతు' బిరుదుతో సత్కరించారు.

డా॥పట్టాభి కళాపీఠము స్థాపన:

2010 లో తాను పనిచేస్తున్న ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపకులు డా॥భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరుతో సంస్థను స్థాపించి మచిలీపట్టణంలో రిజిస్టర్ చేయించారు. అప్పటినుండి

24వ తేదీన నవంబర్ లో 10 మంది ప్రముఖులకు, వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన లబ్ధ ప్రతిష్టులకు 'పట్టాభి' అవార్డులివ్వడం ఆనవాయితీగా వస్తోంది.

ఆంధ్రా బ్యాంకు యూనియన్ బ్యాంకులో విలీనం అయినా బ్యాంకుతో సంబం ధం లేకుండా చేయడం హర్షించదగిన విషయం.

పట్టాభి అవార్డు అంటే పద్మశ్రీ అవార్డుతో సమానం అంటుంటారు కవులు, రచయితలు, కళాకారులు. అంటే పద్మశ్రీ పురస్కారానికి అర్హత కలిగిన వారిని శోధించి సత్కరించడం విశేషం. పట్టాభి అవార్డు అందుకున్న పిమ్మట పద్మశ్రీ అందుకున్న వారు ఎందరో ఉన్నారు. కనుక పట్టాభి కళాపీఠము వారి పురస్కారాల ఎంపిక ప్రక్రియ ఎంత పారదర్శకంగా, నిజాయితీగా ప్రతిభపైనే ఆధారపడి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

కవిసమ్మేళనాల నిర్వహణ:

ఏటా మార్చి 21 వ తేదీ అంతర్జాతీయ కవుల దినోత్సవం సందర్భంగా కవులను సత్కరిస్తూ, కవి సమ్మేళనాలను నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నారు. శతకవి సమ్మేళనాలు నిర్వహించారు.

ఆ కవి సమ్మేళనంలో కవులు చదివిన కవితలను 'కవితోత్సవం' పేరుతో సంకలనాన్ని ముద్రించడం వీరి ప్రత్యేకత. కళాపీఠము ద్వారా ఇప్పటికి 10 పుస్తకాలు ముద్రించారు.

యూట్యూబర్‌గా:

గుంటూరులోని SHOAP TV Channel పేరుతోవున్న యూట్యూబ్ ఛానల్‌లలో ఇంటర్వ్యూలు చేస్తూ ప్రముఖ వైద్యులు, కళాకారులు, కవులను ప్రోత్సహిస్తున్నారు.

జ్యూరీమెంబర్:

మిరాకిల్ వరల్డ్ రికార్డ్స్ వారు డా॥తూములూరిని జ్యూరీ సభ్యునిగా నియమించింది. తద్వారా ఎవరైనా ఏ అంశంలోనైనా రికార్డు సాధించాలన్నా, నెలకొల్పాలన్నా వీరి సలహాలు, సూచనలు తీసుకుంటున్నారు.

ఏ సౌకర్యాలు లేని గ్రామీణ ప్రాంతంలో పుట్టి స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ సాహితీ, సాంస్కృతిక రంగాల్లో విశేషమైన గుర్తింపు పొందిన తూములూరి రాజేంద్రప్రసాద్ మున్ముందు సమాజానికి సాహిత్యసేవ చేయాలని కోరుకుందాం.

-పొత్తూరి సుబ్బారావు
సెల్:9490751681

డా॥ పట్టాభి కళా పీఠము
(ర. 234/2010)
ఫ్లాట్ నెం. ఎ/404, శివ గ్రీన్ వ్యాలీ,
గోరంట్ల, గుంటూరు - 522 034.

ఆహ్వానము

డా॥ పట్టాభి జయంతి -
పట్టాభి అవార్డ్స్-2023 ప్రదానోత్సవ సభ

తేది : 24-11-2024 (ఆదివారం)
వేదిక : సి.పి.ఎమ్. కార్యాలయం,
2/7, బ్రాడీపేట, గుంటూరు.
సమయం : ఉదయం 10 గంటలకు

సభా కార్యక్రమం

సభాధ్యక్షులు :
డా॥ తూములూరి రాజేంద్రప్రసాద్
అధ్యక్షులు, డా॥ పట్టాభి కళాపీఠము

ముఖ్య అతిథి :
'పద్మశ్రీ' సి.వి. రాజు గారు,
ఏటికొప్పాక

డా. పట్టాభి కళాపీఠము
ర.నెం. 234/2010
(An organisation for the people)
పట్టాభి అవార్డుల ప్రదానోత్సవం - 14వ వార్షికోత్సవ సభ - 24-11-24
అవార్డు గ్రహీతలు
డా॥ G.ఝాన్సీ లక్ష్మి, A.మానస, డా॥G.సమరం, డా॥K.V. జనంకయసం, డా॥వజ్రగిరి బెట్టెస్
డా॥ M.B.D శ్యామల, డా॥ L. పరలక్ష్మి, G.రత్నశ్రీ, డా॥B.అంజయ్య, డా॥Ch.స్వరాజ్యలక్ష్మి

నిర్వహణ
-కందుకూరి శ్రీరాములు
-బెల్లంకొండ సంపత్ కుమార్

తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల శాఖ ప్రతి వారం 'జూమ్'లో నిర్వహిస్తున్న "సోమవారం కవిసమ్మేళనం-కవివారం'లో కవులు పాల్గొని చదివిన కొన్నికవితలను నేటినిజం పాఠకుల కోసం..

తడవనీయండి

వర్షం దంచి కొడుతుంది
వాన ధారలు చీపురులై
మురికినంత వూడ్చేస్తున్నాయి.
మనిషినిలా తడవనీయండి
తడిసి ముద్ద కానీయండి
లోన పేరుకున్నదేమైనా
జారిపోతుంది.
ఎంతకాలం తడిసి
ఎంతకు పోనీ మలినాలను
కాలం జాడిస్తుంది.
అక్షరాన తడిసిన కవులు
వస్తున్నారు కొత్త వాక్యాలతో
మలిన రహిత
ఆవిష్కరణలు చేస్తూ....

-గుండెల్లి ఇస్తారి
9849983874

[redacted]

చీకటిని తిట్టడం కంటే

ఒక క్రొవ్వత్తిని వెలిగించాలంటారు...
తరిగిపోయే శిలాజఇంధనం
తరగకుండా
మనసు ఎపుడైనా
మారుతుందా? మారదు
మర్చాల్సింది మార్పునుకోరుకోవల్సింది
మనిషి మనసు మాత్రమే సుమా
కాసింత దూరానికే కిక్కు కొట్టడం ఆపి,
కొమ్మమీద పిట్ట నడిచినట్లురెమ్మపై
పురుగు సాగినట్లు
కూలసాగా కూసంత నడుద్దాం..
సౌకర్యానికి అత్యవసరానికే
కార్లూ ,గేర్లూ వాడుదాం....
రయ్ మని వెళ్దాం
పల్లె ,పట్టణాలను వాహనాలు
ఏలుతున్నాయి ఏకఛత్రాధిపత్యంగా...
పొగరాక్షసి జడలువిరబోసుకుని
చంపుతుంది
స్వచ్ఛమైన గాలిని నింగిలోపలా
నిత్యం..
కనిపించకుండా మహానగరాలు గాలి
కలుష్యానికి విలవిలలాడుతున్నాయి
నగరవాసులెందరో
వాయుసంబంధవ్యాధులతో
అల్లాడుతున్నారు..
ఆరిపోతున్నారు...
ఎంతపాపం ఎవరి శాపం ఇది?
రాబోయేతరానికి కానుకంటారా ?
మనంవాడే వాహనాల
కర్కశ పొగవాయువుల
ఈ కాలుష్యం?
ఇప్పటికే అయింది దండి ఆలస్యం
ఏ జంతుజాలం తన సహజనడకను,
నడతను భూమ్మీద మార్చుకోలేదు
నరుడుమాత్రమే
అభివృద్ధని అందలమనీ
విచ్చలవిడివాహనాలను
నడపడం ఆపడంలేదు
వేగంవేగమంటూ ఆగమవుతుండు
అందుకే
నడుద్దాం మనిషిగా...కాళ్లతో
కాకుంటే సైకిళ్లతో....
ఒక్కో ఇంధనపుబొట్టు
అత్యవసరాలకు అభివృద్ధికి
రక్తపుబొట్టుతో సమానం
ఇది అవమానంమానవజాతికి,
మేదకి ఘోరఅవమానం
మనకు కావల్సింది
ఆరోగ్యమందించే నడకదార్లు...
సైకిల్ లైన్లు...,. సైకిల్ కారిడార్లు
నడకను,సైకిల్ నమ్మినవాడికి
దరికి రాదుపెట్రోల్ పోటు
మరిలేదు ప్రభుత్వాల పై మండిపాటు
మనసులో ఎప్పుడూ తావులేదు
ఏ అలజడికి
వాళ్ల కాళ్లూ,వాళ్ల సైకిళ్లుఒకరకంగా
పొడుపు సూత్రం దేశ జీ .డీ .పీకి
రండి...కదలండి...
కల్పినడుద్దాం... హాయిగా
సైకిళ్లను తోలుదాం
ఆరోగ్యం మైలురాయిగా.

-రమేశ్ నల్లగొండ

తొక్కి పెడుతున్నానని మరీ ఎగిరి పడకు

గుప్పెట్లో బంధించాననే ఆనందం క్షణభంగురమే
నేలను తాకిన బంతి పైకి ఎగరక మానదు
అణచివేత ఎప్పుడూ నివురుగప్పిన నిప్పే!
మిత్రమిరిన పెత్తనం పెను ప్రమాద సూచిక
సమాజాలు ఎన్ని మారినా సందర్భాలు షరా మామూలే హెచ్చుతగ్గుల
తరాజులో తూగలేనప్పుడే అసంతృప్తి అనే అగ్గిరాజుకునేది
అవసరం అంతర్మథనమై ఒళ్ళు విరుచుకుంటే
ఆలోచన ప్రభంజనంలా విజృంభిస్తుంది
ఆధిపత్యపు పోరులో రాజీపడలేని తత్వం సతమతమౌతూనే కొత్తదారుల
కోసం వేట మొదలు పెడుతుంది
దిగిన ఊడల జాడ కోసం సాగే శోధనలో
కూకటి వేళ్ళతో పెగిలించే దండు సంఘటితమై రామదండులా మారి
ఉధృతమైన ఉప్పెనై నిండా ముంచేస్తుంది

-రాధికాసూరి

చిరునామా చేరుకొని ఉత్తరం

తలచినప్పుడల్లా
అలుగువారుతావు
గాజుల ఘనీ
ఎత్తరుగులు ఎక్కుకుంటూ
ఉర్దూ అరబిక్ స్కూలు మెట్లు
దిగుకుంటూ
మేకల గుంపు నుంచి
గొట్టి కాయ లెగరేసుకుంటూ
నావైపే నడిచొస్తుంటావు.
వాడవాడనా వాకిట అచ్చు లేని
నీ అడుగుల ముద్రలున్నాయా!
పేగులు తోడుతున్న ఆకలి కన్నా
విధులు పిలుస్తున్న కాలా న్నెపుడైనా
నిర్లక్ష్యం చేసావా!.
చేతి నిండా కారట్ల టప్పా
సంచి నిండా బతుకు
తైల వర్ణ చిత్రాలు
ఊరు ఊరంతా ఊర పిచ్చుకై
అల్లరి చేస్తున్న సైకిల్ బెల్ పిలుపు
తలుపు కొడుతూనో పలకరిస్తూనో
కనిపిస్తావు
కలుపుకుంటూ పోవటమే తెలిసిన
వానివి
కత్తిరించటం నీకేం తెలుసు?
పేరు నిజాం కానీ
అంతరాల పురావస్తు కట్టడాలలో
అలుకు నేల బొయ్యారాల
ప్రపంచం నీది
పాత చింపుల ఈత చాప
పట్టుపరుపు పావడా మీదనే సేద
అంతా
ఎరుపెక్కిన ఆ
ఎర్ర డబ్బాలో ఏముంటాయో
తెలిసిన పరమార్థివి
దోసిళ్ళకొద్ది బరువునెత్తుకొని
ఊరంతా తింపి సముదాయింప
చూస్తావు
బొడ్డుతాడు కోసి
ప్రేమలు ముడేసినట్లు
దూరాలు అతికి నిలిపే బంధానివి
ఎన్ని అపాయింట్మెంట్ ఆర్డర్లు.. !
ఎన్ని రిటైర్మెంట్ వాక్యాలు.. !!
జీవితాన్ని మొత్తంగా వ్యాఖ్యానించే
కల్తీ లేని సాక్షానివి
నువ్వు ఇప్పుడు
చిరునామా చేరుకోని ఉత్తరానివై
దిశను చూపిస్తూ మిగిలిపోయావు.
ఊహల ఊయల
హేమంత తుషారం నేనై
ఆకుల చెక్కిళ్లు నిమిరి
పూరేకుల పెదవులపై
ముత్యమోలె మెరిసి
వేడి కిరణాలవాడి
వెచ్చని చూపునతడిని
తృప్తిగాజారిపోవాలనుంది
నీలాకాశంలోమెరిసిపోతూ,
మబ్బు తెరల దాగుంటూ,
దోబూచులాడే
వెన్నెల నెలరాజు చెంత
వన్నెల తారనై
తారలతో తొక్కుడుబిళ్ళ
ఆడుకోవాలనుంది
మొయిలుకూననునేనై
భూతల్లిని తడిపి,
తుంపరగా అల్లరి పిల్లగాలినై
తడితడి మనసుతో
అందరినీ తడమాలనుంది
ఇంద్రధనస్సునూయల చేసి
పూలగొన్న చుక్కలచొక్కల
పిల్లలను పోగేసి
నేనో చిన్న పిల్లనై
ఊగుతూ తూగుతూ
పరవశించిపోవాలనుంది
అక్షయపాత్రను నేనై
వంటవార్పు లేక
కవనాలల్లుతూనో,
చదువుతూనో,సమావేశాల్లోనో
కాలంగడిపేయాలనుంది
కవనవనంలో
ఓ పొత్తువుటలో
నేనోఅక్షరమై నెమలీకలా
ఉండిపోవాలనుంది
ఏమిటో...?
ఊహలన్నీ కలలుగా
కలలన్నీ ఊహలుగా
నా ఊహల ఊయల
నన్నుపుతూనే ఉంది.

-బెల్లంకొండ సంపత్ కుమార్
990851915

ఔను - అర్థం కాలేదు.....

పర్వత శిఖరాగ్రం మీద నేను -
భూమి, సముద్రం, ఆకాశం -
అన్నీ దృశ్యమానాలే
ఒకటి ఎగుడుదిగుడుగా
ఒకటి అల్లకల్లోలంగా
మరొకటి పొగరెత్తిన పొగలు
పొగలుగా
నేను మాత్రం పర్వత శిఖరాగ్రం
మీదనే -
భూమిలో నాటిన గింజలా
సముద్రంలో ఎగిసిపడే కెరటంలా
ఆకాశములో కదిలే
మబ్బుతునకలా నేను -
చలనాచలనాలు
అన్నీ ప్రకృతిలోని అంశాలే
అవి భౌతికాలే
అధిభౌతికాలే
అవి అనేక వైరుధ్యాలతో
అనేక భిన్నత్వాలతో
ప్రకృతి -
అనేక పొరలతో
అనేక వలయాలతో
అన్నీ అర్థం కాని అగోచరాలే
అపసవ్యతలతో నేను
ఐనా
పర్వత శిఖరాగ్రం మీద
నేను ఒంటరిగా మౌనంగానే
మెల్లమెల్లగా పరుచుకున్న ఎండ
శీతలాన్ని కాల్చివేస్తుంది - ఎందుకో
ఉండీ ఉండీ మందగించిన గాలి
ప్రచండమై కమ్మేస్తుంది - ఎందుకో
ఎండా గాలీ సముద్రమూ ఆకాశమూ
నా ఆలోచనలలో
నా మనోగమనంలో
ఇప్పుడు -
నా లోపలి మనిషి
అధిభౌతికమ నుండి
భౌతికంలోకి నెట్టివేయబడి
నా ముందు ప్రత్యక్షం
జాడలేని నా అస్థిత్వానికి
నా లోపలి మనిషి ఉనికిని అన్వేషించే
ప్రయత్నం
ఎంత ఆశ్చర్యం-ఎంత విభ్రమం -
నేను పర్వత శిఖరాగ్రం మీద
నా ఎదురుగానే
ప్రత్యక్షంగా
భూమీ సముద్రమూ ఆకాశమూ
స్పర్శిస్తూ ఉన్న గాలీ, ఎండా
ఎందుకో అన్నీ
అస్పష్ట రూపాలతో
ఈ లోపలి మనిషి
అతడి ప్రపంచం సంగతి ఏమిటో
అర్థం కాలేదు
ఔనూ - అర్థం కాలేదు

-కందుకూరిశ్రీరాములు
9440119245

నిర్ణయం

కథ

బైక్ వేగంగా నడుపుతున్నాడు సురేష్ ఉత్సాహంగా. వెనుక కూర్చున్నది తను ప్రేమించిన సరిత. చాలా రోజుల తరువాత పార్క్ కి రావడానికి ఒప్పుకుంది. అదీ సురేశ్ లో ఉత్సాహాన్ని నింపింది. సురేశ్, సరిత ఇద్దరూ కాలేజీలో ప్రేమించుకున్నారు. ఇద్దరికీ చదువైపోయి, ఉద్యోగాలు వచ్చినాక కూడా కొన సాగుతూనే వుంది. ఇద్దరి ఇళ్ళలో చూచాయగా తెలిసినా కులం వేరు అయినా మంచి సంబంధం కావడంతో ఆలోచిస్తున్నారు బయట పడకుండా.

బైక్ వేగానికి సురేశ్ ని గట్టిగా పట్టుకుని, 'వేగం వద్దు మెల్లిగా పోనివ్వు' అన్నది సరిత. 'మన లాంటి వారు ఎక్కాక బైక్ కి కూడా హుషారెక్కి వేగంగా పోతోంది నేనేం చేయను' అన్నాడు నవ్వుతూ సురేశ్. 'అబ్బ చాల్లె బడాయి. రోడ్డంతా రద్దీగా వుంది. జాగ్రత్త' అంటూ మళ్ళీ హెచ్చరించింది మనసులో మురిసిపోతూ సరిత. 'సరూ! ఇలాగే నీ చేయి పట్టుకుని మేఘాల్లో తేలిపోవాలనుంది' అన్నాడు సురేశ్. ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ 'చాల్లె సంబరం.ముందు రోడ్డు మీద చూసుకుంటూ నడుపు' అన్నది సరిత. అలా మాట్లాడుకుంటూ సరదాగా వెళుతున్నారు.

వీరి జంటను చూసి విధికి కన్ను కుట్టిందేమో. ఒక మలుపులో కారు రూపంలో దూసుకు వచ్చింది. ఇద్దరూ గట్టిగా బ్రేకులు వేసినా ప్రమాదం తప్పలేదు. కారు గుద్దుకోవటం, సురేశ్ సరితలు ఎగిరి పడటం జరిగింది. చుట్టు ప్రక్కల వారు వెంటనే 108 కి ఫోన్ చేసి హాస్పటల్ లో చేర్చి, సెల్ ఫోన్ అధారంగా ఇద్దరి ఇళ్ళకూ తెలియ చెప్పారు. అంతా హాస్పటల్ కు చేరుకున్నారు. జరిగిన సంఘటనలో ఎవరి తప్పూ లేదు కనుక ఒకరి కొకరు నిందించు కోకుండా, ఎవరికి ఏమీ కాదని ఓదార్చుకుంటూ, డాక్టర్ కోసం చూస్తున్నారు. ఇంతలో డాక్టర్ రాగానే అందరూ ఆయన చుట్టూ చేరారు. 'ప్రమాదమేమీ లేదు కదా డాక్టర్ గారూ' అని అడిగాడు సరిత తండ్రి కన్నీళ్ళు తుడుచుకుంటూ. ఇద్దరికీ ప్రాణ భయం లేదు. కానీ కొన్ని టెస్ట్ లు చేసాము. రిపోర్టు వచ్చినాక చెపుతానంటూ రూమ్ లోకి వెళ్ళాడు డాక్టర్.

రెండు గంటలు గడిచినాక డాక్టర్ గారు తండ్రులిద్దరినీ రూము లోకి పిలిచి, 'అబ్బాయికి ఏ ప్రమాదం లేదు. కానీ' అంటూ కాసేపు ఆగాడు. తండ్రులిద్దరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకుని కానీ ఏంటి డాక్టర్ అన్నట్లు డాక్టర్ వైపు చూసారు. 'అమ్మాయి తలకు బలంగా దెబ్బ తగిలింది. సరాలు దెబ్బ తినడంతో కంటి చూపు పోయింది' అన్నాడు డాక్టర్. ఘొల్లుమని, ఏడుస్తూ బయటకు వెళ్ళాడు సరిత తండ్రి. 'చెప్పండి డాక్టర్ ఎంత ఖర్చయినా పరవాలేదు. ఆ అమ్మాయి కంటి చూపు వచ్చే మార్గం చెప్పండి' అంటూ డాక్టర్ చేతులు పట్టుకుని అడిగాడు సురేశ్ తండ్రి. 'ఇప్పుడైతే ఏం చెప్పలేము. కొంత కాలం తరువాత ఎలా వుంటుందో చెప్పగలము' అన్నాడు డాక్టర్. సురేశ్ తండ్రి కూడా బైటికి వచ్చాడు. అందరూ ఏడుస్తూ కనిపించారు. సరిత తండ్రి దగ్గరకు వెళ్ళి ఓదార్పుగా భుజంపై చేయి వేసి, 'బాధ పడకండి.అంతా విధి లీల. మనమిప్పుడు ఏం చేయలేము. ఇలా మా అబ్బాయి వల్ల జరిగినందుకు మమ్మల్ని క్షమించండి. మేమూ కుమిలి పోతూనే ఉన్నాము. అయినా ఆందోళన పడవలసిన పనిలేదు. కొంత కాలం తరువాత చూపు వచ్చే మార్గం ఉందట' అన్నాడు సురేశ్ తండ్రి. 'అయ్యో అంతా మా ఖర్మ, మా అమ్మాయి రాత. ఇందులో మీ తప్పేమీ లేదండీ' అంటూ వెళ్లి పోయాడు సరిత తండ్రి.

ఇప్పుడు ఆ మాట అంటున్నారు. ఇదే పెళ్ళి ఏయినాక జరిగితే వదిలేయమంటారా, నేను వదిలేస్తానా'

వారం తరువాత డిశ్చార్జ్ చేసుకుని ఇంటికి తీసుకు వెళ్ళి పోయారు. ఒక నెల గడిచిన తరువాత అందరూ తేరుకున్నాక తల్లి దండ్రులను పిలిచి తన నిర్ణయాన్ని చెప్పాడు. ముందు వ్యతిరేకించినా, ఆలోచించి తమ అంగీకారాన్ని తెలిపారు.

సురేశ్ సంతోషంగా సరిత వాళ్ళ ఇంటికి వెళ్ళాడు. నెల రోజులుగా రాని సురేశ్ వచ్చేసరికి సరిత తల్లిదండ్రులు ఆశ్చర్యపోతూ నిలబడి పోయారు. 'అంకుల్ సరిత ఎక్కడుంది' అన్న ప్రశ్నకు తేరుకుని గదిలో అని చెప్పారు. సురేశ్ గదిలోకి వెళ్ళేసరికి సరిత పడుకుని ఉంది. 'సరూ' అని పిలుస్తూ పక్కన కూర్చున్నాడు. ఒక్క పిలుపుకే లేచి చేజారిన నిధి దొరికినట్లు సురేశ్ అంటూ గట్టిగా కౌగిలించికుంది. ఆమె కన్నీటితో చొక్కా తడిచి పోయింది.అలా ఎంతసేపున్నారో తెలియదు. ముందుగా తేరుకున్న సురేశ్ లేచి సరిత చేయి పట్టుకుని హాల్లోకి తీసుకు వచ్చి అక్కడి సోఫాలో కూర్చోబెట్టి తనూ పక్కన కూర్చున్నాడు. ఎదురుగా సోఫాలో సరిత తల్లిదండ్రులు కూర్చుని ఏం జరుగుతోందో అర్థం కానట్లుగా చూస్తూ కూర్చున్నారు.

'అంకుల్ నేను సరితను పెళ్లి చేసుకోవాలనుకుం టున్నాను' అన్నాడు సూటిగా. ఒక్క సారిగా ఉలిక్కి పడ్డారు ఆ మాటకు ఇద్దరూ.'జాలి పడుతున్నావా బాబూ' అన్నాడు సరిత తండ్రి. 'లేదండి. నేను మనస్ఫూర్తిగా ప్రేమించాను' సమాధానమిచ్చాడు. 'చూపులేని' సరిత తండ్రి మాట పూర్తికానీయకుండానే 'ఆగండంకుల్. ఇప్పుడు ఆ మాట అంటున్నారు. ఇదే పెళ్ళి ఏయినాక జరిగితే వదిలేయమం టారా, నేను వదిలేస్తానా' అన్నాడు రాజేశ్. 'అది కాదు బాబూ మీ' సరిత తండ్రి మాట పూర్తీ కాకుండానే 'మీరు ఏమీ సందేహించకండి. రేపు మా అమ్మ నాన్న వస్తారు. ముహూర్తాలు పెట్టించడానికి అంతే' అన్నాడు రాజేశ్. వెంటనే కన్నీళ్ళపర్యంతమవుతూ రాజేశ్ చేతులు పట్టుకున్నాడు సరిత తండ్రి. 'ఊరుకోండి అంకుల్. ఇది నా ప్రేమతో కూడిన నా బాధ్యత' అన్నాడు రాజేష్. సరిత ఆనందంతో ఉక్కిరి బిక్కిరవుతూ రాజేశ్ ని కౌగిలించుకుంది.

సరితకు ధైర్యం చెప్పి రాజేశ్ ఆనందంగా ఇంటి ముఖం పట్టాడు. అందరూ తేలికైన హృదయాలతో,ఆనందంగా వెళుతున్న రాజేశ్ ను చూస్తూ నిలుచున్నారు.

-జి. మధు మురళి

నా శక్తి మీకు అంకితం

కథ

నాకు మొలకువ వచ్చి చూసేసరికి ఏదో తెలియని ప్రదేశంలో ఉన్న అటు ఇటు చూసా. నాలాంటి వాళ్లే చాలామంది నాకు కనిపించారు. చూస్తే వాళ్లం తా బంధించినట్టు ఉన్నారు. అక్కడ చాలామంది హడావుడిగా పెద్ద వ్యానులోకి ఏమో ఎక్కిస్తున్నారు. అసలు ఆ డబ్బాలో ఏమున్నాయో అని చూద్దామనుకున్నా కానీ నాది ఎటు కదలలేని పరిస్థితి అలా చూస్తుండగానే నన్ను కూడా వ్యాన్లోకి ఎక్కించారు ఒక డబ్బాలో బంధించి, ఆ వ్యానులో మమ్మల్ని ఇరికించి బంధించడం వల్ల ఊపిరి కూడా ఆడట్లే మెల్లగా ఆ వ్యాను కదిలింది. అందరూ గట్టిగా అరిచారు మమ్మల్ని ఎవరైనా కాపాడతారేమో అని కానీ మా మాటలు ఎవరూ పట్టించుకోకుండా ఎవరి పని వాళ్లు చూసుకుంటున్నారు.. ఏం చేయాలో అర్థం కావట్లే.. చూస్తే వాళ్ళకి కూడా నాలాగే బంధువులు ఎవరూ లేనట్టున్నారు. అందుకే ఎవరు మరి అంతలా బాధపడట్లే చూసిచూసి ఆ వ్యానులో కొంతమందిని పరిచయం చేసుకున్నా. ఆ కొంత సమయంలోనే వాళ్లు నాకు చాలా దగ్గరయ్యారు.. హఠాత్తుగా ఆవ్యాను ఆగింది. అందరం మౌనంగా ఉన్నాం..

ఏం జరుగుతుందో అర్థం కాక అప్పుడే ఒక వ్యక్తి వచ్చి వ్యాను తలుపులు తీశాడు.. మాలో కొంతమందిని కిందికి దింపారు.. అక్కడ ఆ వ్యాను డ్రైవర్ మాటలు వింటుంటే చెమట పడుతున్నాయి ఒళ్లంతా వణుకు వస్తుంది. అసలు ఎందుకు అనుకుంటున్నారా.

అప్పుడే నాకు ఒకటి అర్థమైంది. వాళ్ళు మాతో వ్యాపారం చేస్తున్నారని.. తర్వాత రేటు కుదిరించుకొని ఆ వ్యాను డ్రైవర్ వచ్చి, వ్యాను తలుపులు మూశాడు. మాతో వ్యాపారం చేస్తున్నారన్న విషయం నా స్నేహితులం అందరికీ చెప్పినా.. అప్పుడు మేమందరము కిందికి దింపిన నా స్నేహితుల గురించి ఆలోచిస్తున్నాం... వాళ్లని ఏం చేస్తారు అన్న భయంతో వణికిపోయాం ఇలా గట్టి గట్టిగా అరుచుకుంటూ ఏడ్చాము అయినా వ్యాను డ్రైవర్ కు మనసు లేనట్టుంది. మా మాటలు కొంచెం కూడా పట్టించుకోకుండా వ్యానును అలాగే నడుపుతున్నాడు. ఇంకా ఎంత అరిచినా వ్యర్థమే అని అర్థమయ్యే మౌనంగా ఉండిపోయాం. వ్యాను మళ్ళీ ఇంకోచోట ఆగింది.. గుండెలు లబ్ డబ్ అని కొట్టుకుంటుంటే, అది బయటికి రీ సౌండ్ వస్తుంది.. మళ్లీ ఎవరిని పంపుతారా అని.

మళ్లీ ఇంకొక వ్యక్తి వచ్చి వ్యాను తలుపులు తీశాడు. అప్పుడు నన్ను కూడా దింపాడు. అటు ఇటు చూసాం మమ్మల్ని ఎవరైనా కాపాడతారేమో అని, కానీ ఏం లాభం కాపాడడానికి ఎవరూ లేరు మా డ్రైవర్ మళ్లీ మా రేటు గురించి మాట్లాడుతున్నాడు ఆ వ్యక్తి ఏమైబేరమాడుతున్నాడు. అసలు రేటు తగ్గించేదే లేదు.. అని చెప్పాడు. ఇంకా చేసేదేమీ లేక మా డ్రైవర్ చెప్పిన రేటుకే కొన్నాడు. ఆ వ్యక్తి మమ్మల్ని కష్టపెట్టకుండా బానే చూసుకున్నాడు. కొన్ని రోజుల వరకు నేను నా దోస్తులు కలిసి మంచిగా ఉన్నారు. కానీ కొన్ని రోజులకి ఒక అతను ఎవరో ఒక 30 సంవత్సరాలు ఉన్న వ్యక్తి వచ్చి, నన్ను, నా దోస్తుని తీసుకొని పోవడానికి వచ్చాడు. డబ్బులు ఇచ్చి నన్ను నా దోస్తులు వాళ్ళ ఇంటికి తీసుకొని పోయాడు. వాళ్ల ఇల్లు పెద్ద బంగ్లాలా ఉంది. చూస్తే మంచి మనిషి లాగానే ఉన్నాడు. ఇంట్లో చాలామంది ఉన్నారు. నాతో, నా దోస్తును ఎవరూ పట్టించుకునే వారు కాదు.. ఎందుకంటే మేము ఎప్పుడూ మా సార్ గదిలోనే ఉండేవాళ్ళం. ఆ ఇంటి మనుషులందరూ మా సార్ గదికి రావడానికి చాలా భయపడేవాళ్లు. మా సారు ఆఫీస్ కు వెళ్లేటప్పుడు, నేనైనా నా స్నేహితురాలైన ఎవరో ఒకరిని తనతో పాటు తీసుకుని వెళ్లేవాడు. మా సార్ కారు చాలా చల్లగా ఉండేది. అయినా మమ్మల్ని కూడా అందులోనే ఎక్కించుకునేవాడు. ఏసీ చాలా చల్లగా ఉంది సార్ తగ్గించండి అని చెప్పాలన్న భయపడే వాళ్ళం. ఇప్పటికీ నాకు ఒకటి అర్థం కావట్లే మా సారు నన్ను నా స్నేహితులను డబ్బులు పెట్టి ఎందుకు కొన్నారు ఎందుకు ఏసీ కారులో తిప్పుతున్నారు...

అలా మా దోస్తు ఒకరోజు, నేను ఒక రోజు, కార్లో తిరుగుతూ.. నేను చూసిన ప్రదేశాలు తనకి తను చూసిన ప్రదేశాలు నాకు చెప్పేది.

ఇదంతా ఇలా ఉండగా మేము ఒకటి గమనించాం. రోజురోజుకు మాలో శక్తి క్షీణిస్తుంది. బలం తగ్గిపోతుంది. ఎందుకు ఇలా అవుతుందో అర్థం కావట్లే. అసలు రోజు ఆఫీసులో ఏం జరుగుతుందో అర్థం కావట్లే.. ఎంత గుర్తు తెచ్చుకున్న గుర్తు రావట్లే. అసలు మేము ఇంత శక్తిహీనులుగా మారడానికి గల కారణం ఏంటా అని అర్థం అవ్వక రాత్రంతా ఏడుస్తూ అలాగే ఉండిపోయే వాళ్ళం. తెల్లారింది మళ్లీ మా సార్ వచ్చి నన్ను తీసుకొని పోతున్నాడు. గట్టి గట్టిగా 'సార్ !అసలు మీరు ఎవరు నన్ను ఎందుకు మీతో పాటు ఆఫీసుకు తీసుకు వెళుతున్నారు. నేను ఈరోజు మీతో ఆఫీసుకు రాను సార్. నేను మీతో ఆఫీసుకు వస్తున్నప్పటి నుంచి నాలో శక్తి తగ్గిపోతుంది. అసలు మీరు ఆఫీసులో మాతో ఏం చేస్తున్నారు మమ్మల్ని వదిలేయండి. 'అని అరిచినా కూడా మా సార్ ఉలుకు పలుకు లేకుండా నన్ను కారులో కూర్చోబెట్టిండు. చాలా బాధగా అనిపించింది. ఇక్కడ నా పరిస్థితి ఇలా ఉంటే, నా స్నేహితులు ఎలా ఉన్నారు అని ఇలా ఆలోచించే లోపే ఆఫీస్ కు చేరుకున్నాం. మా సార్ నన్ను పట్టుకుని కారు దిగి వస్తుంటే కొంతమంది రైతులు.. 'అయ్యా! మీరే మమ్మల్ని కాపాడాలి'.. అని మా సార్ కాళ్ళ మీద పడ్డారు. మా సార్ అప్పుడు అయ్యో ముందు కాళ్ళ మీద నుంచి లేవండి ఏమైంది మీకు అని అడిగాడు. సార్ మేమందరము కలిసి 50 ఎకరాల పంట వేసాము. కానీ అవన్నీ నకిలీ విత్తనాలు అవ్వడం వల్ల పంట నష్టం జరిగింది. ఇప్పుడు మా కుటుంబాలన్నీ రోడ్డపాలైనాయి సార్.. అని మొరపెట్టుకున్నారు. మా సారు ఒక నిమిషం కూడా ఆలోచించకుండా మీరేం బాధపడకండి మీలాంటి రైతులు ఈ దేశానికే వెన్నెముక లాంటి వాళ్ళు. మీలాంటి వాళ్లకు సహాయం చేస్తే మన దేశంలో ఎంతోమంది కడుపులు నిండుతాయి. అని చెప్పి మీకు ఎంత డబ్బు కావాలని అడిగి చెక్ పేపర్ చింపి, జేబులో నుంచి పెన్ను తీసి సంతకం చేశాడు. అప్పుడు నాకు చంద్రుడు వెలుగు కంటే కాంతివంతంగా కనిపించింది ఆ రైతుల ముఖాలు. అప్పుడే మా సారు గురించి నాకు అర్థమైంది. మా సార్ నన్ను ఉపయోగించి ఎంతో మందికి జీవితాలు ఇస్తున్నాడని. అందుకేనేమో బహుశా నాలో శక్తి తగ్గిపోతోంది.

ఆయన ఇలా కొన్ని జీవితాలు బాగుపడతాయి అనుకుంటే నాలో శక్తిని అంతా ఇచ్చేస్తా. అప్పుడే నాకు మా సార్ కి సారీ చెప్పాలని అనిపించింది. ఎందుకంటే మా సార్ గురించి కొంచెం చెడుగా ఆలోచించా. అయినా నేనెవరో మీకు అర్థం అయ్యే ఉంటుంది అనుకుంటాను. అందుకే నేనెంత చెప్పినా ఎవరూ నా బాధ పట్టించుకోలేదు. నా శక్తి అంటే తెలుసు కదా నాలో ఉండే "ఇంక్."

నన్ను మా సార్ వాడడం వల్ల నేను ఎంతోమంది జీవితాలను వెలిగించా.

అదే నాలాంటి ఒక పెన్నుతో ఒక ఆఫీసర్ సంతకం పెట్టడం వల్లనే కదా నకిలీ విత్తనాలతో కూడా వ్యాపారం చేస్తున్నారు. ఆ నకిలీ విత్తనాలే కొన్ని కుటుంబాలని రోడ్డుపాలయ్యేలా చేసింది. దాని కారణం నేనే అని ఆ పెన్ను ఎంత బాధపడుతుంది ఆలోచించండి. దయచేసి మిమ్మల్ని బతిలాడుకుంటున్నాం మమ్మల్ని ఉపయోగించి ఏ చిన్న చెడు పని కూడా చేయకండి మాకూ మనసులు ఉంటాయి. మేము కూడా బాధపడతాము.



-విరజ

పిల్లి పిల్ల

అనగనగా రాయవరం అనే ఊరిలో సునీత, రమేష్ అనే దంపతులు ఉండేవారు. వారికి హారిక, జాను అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఒకరోజు అందరూ కలిసి ఊరి దగ్గర ఉన్న పార్కు దగ్గరికి వెళ్లారు.

దారిలో ఒక పిల్లిపిల్లకు గాయం అయి రక్తం కారడం జాను చూశాడు. అందరూ పార్కుకు వెళ్లి ఆడుకొని గంటసేపట్లో తిరుగు ప్రయాణం అయ్యారు. కానీ ఆ పిల్లి పిల్లకు అయిన గాయాన్ని అందరూ చూసి పోతున్నారు కానీ ఎవ్వరు పట్టించుకోవడం లేదు. జాను కుటుంబ సభ్యులు కూడా ఇంటికి చేరుకున్నారు. కానీ జానుకు మనసు ఒప్పలేదు. తిరిగి పార్కు వద్దకు పరిగెత్తి ఆ పిల్లి పిల్లకు దెబ్బ తగిలిన చోట గుడ్డతో కట్టుకట్టి, రక్తం కారకుండా చేశాడు. ఆ పిల్లి పిల్లను తీసుకుని జాను ఇంటికి వచ్చాడు.

జాను పిల్లి పిల్లతో ఇంటికి రావడం తల్లి సునీత చూసి పరుగున వెళ్లి పాలు తెచ్చి పిల్లికి తాగిపించింది. జానును దగ్గరికి తీసుకుని అభినందించి, తల్లి నుండి బిడ్డను వేరు చేయడం పాపం అవుతుంది. ఇప్పుడు వాళ్ళ తల్లి పిల్లి తన బిడ్డ పిల్లి పిల్ల కోసం తిరుగుతూ ఎంత ఏడుస్తుందో అని అన్నది. జాను ఒక్కసారి బాగా ఆలోచించాడు. పిల్లి పిల్లను తీసుకొని మళ్ళీ పార్క్ వైపు వెళ్ళాడు. పిల్లి తన బిడ్డ కోసం అరుస్తున్న శబ్దం విని, అక్కడికి వెళ్లి పిల్లి పిల్లను వదిలేసి, తల్లి బిడ్డలను కలిపి జాను తిరిగి ఇంటికి వస్తాడు. విషయం తెలుసుకున్న వారంతా జానును అభినందిస్తారు.

నీతి: తల్లి నుండి బిడ్డను ఎవరు దూరం చేయవద్దు. దూరం చేస్తే కలిగే బాధ భరించలేనిది.

-సన తబస్సుమ్
ఎనిమిదవ తరగతి
జడ్‌పిహెచ్‌ఎస్ హవేలీ ఘనపూర్
మెదక్ జిల్లా9849505014

నా భావోద్వేగాలు

మొక్కలు పెంచుతా
పూలు పూయిస్తా
సౌరభాలు చల్లిస్తా
తేటులను పిలుస్తా
తేనెను త్రాగమంటా
పరవశము
పొందమంటా.
నోరు తెరుస్తా
పెదాలు కదిలిస్తా
శబ్దాలు వదులుతా
తేనెచుక్కలు చల్లుతా
అమృతము చిందిస్తా
ఆనందము అందిస్తా
ప్రభాకరుని
ఉదయించమంటా
తట్టి నిద్రలేపుతా
అరుణకాంతులు ప్రసరిస్తా
అంధకారము తరిమేస్తా
పక్షులను కిలకిలలాడిస్తా
జగతిని చైతన్యపరుస్తా
చంద్రుని స్వాగతిస్తా
వెన్నెలను వెదజల్లమంటా
తారలమధ్య తిరగమంటా
మబ్బులతో
దోబూచులాడమంటా
మెల్లగాచల్లగాలి
తోలమంటా
మనసులను మురిపించుతా
ఆలోచనలు పారిస్తా
భావనలు పుట్టిస్తా
అక్షరాలను అల్లుతా
పదాలను పేర్చుతా
అర్థాలను స్ఫురిస్తా
కమ్మనికైతలు కూరుస్తా
అందాలు చూడమంటా
ఆనందాలు పొందమంటా
హృదయాలను ఆకట్టుకుంటా
గుండెలకు
గుసగుసలువినిపిస్తా
తలల్లో కాపురంపెడతా
సాహిత్యాన్ని
సుసంపన్నంచేస్తాం
భావం భ్రమాత్మకం
కవిత్వం కళాత్మకం
అందం ఆస్వాదాత్మకం
ఆనందం అనుభూతాత్మకం.

-గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్

ఆకట్టుకున్న సుశీల-ఘంటసాల సినీ సంగీతోత్సవం

అర్చన వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న అతిథులు

అర్చన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో నిర్వహించిన సుశీల-ఘంటసాల సినీ సంగీతోత్సవం ఆకట్టుకుంది. గానకోకిల పి. సుశీల పుట్టినరోజు సందర్భంగా గురువారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 1314వ రోజు 'భుక్తాయాసం' అనే అంశంపై పలువురు కవులు తమ కవితలను పంచుకున్నారు. కవితల సాధన చేస్తున్న కవులందరికీ అభినందనలు. 'భుక్తాయాసం' అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సవ మాహం
అడ్మిన్ & ఏకాంశ కవిత్వ నిర్వహణ:
-డా॥రాయారావు సూర్యప్రకాశ్‌రావు, 9441046839

శోభాయాత్ర

పంచభూత సంయుక్తం శరీరం
ప్రాణికోటి ఆకలి
చిల్లుపడ్డ కుండలో నీరు నింపడమే
రాజయోగం లో రజోగుణం
ఎండమావులెంట పయనమే.
ఆయాసం
అవస్థలకు సంకేతం
ప్రాణవాయువుకే ఇబ్బంది
భుక్తాయాసం.
అతి అనర్థమే
మితమే పరమానందం
ఆరోగ్యకరం
పంచకోశమయం మానవ జీవనం
మనోమయ కోశమే
నడవడికలకు మూలం
అన్నమయ కోశం
ఆరోగ్యకోశానికి దారి.
ఆహార భద్రత లేని బతుకులకు
భుక్తికి దేశసంచారం
నాణ్యత లేని ఆహారం
శ్రమ జీవుల ఆరోగ్యానికి చేటు.
ధూమ, మద్యపాన అలవాట్లను
ప్రభుత్వాలే సంపూర్ణంగా నిషిధిస్తే
సామాజిక జీవనం సుఖమయం
కక్షలు, చెడువ్యసనాలకు తాళం.
అంతా
అవినీతికి అతిస్వార్థానికి కవలలు
బాధ్యతలను కర్తవ్యంగా భావిస్తేనే
మనిషి
సౌశీల్య సౌందర్య రూపశిల్పి
షోడశ సుగుణాల తేజంతో
మనిషి
అమలిన ముత్యమైన శోభాయాత్ర.

-ఏడెల్లి రాములు

విందు భోజనం

విందు భోజనం బహుపసందు
వింతైన వంటకాలతో
పెండ్లి ముహూర్త టైముకి కాక
వురుకులు పరుగులతో
రాస్తాజామ్ లతో
ఆకలితో
బఫే టైముకి చేరుకుంటూ
కమ్మని గాజర్ హల్వా
దహీ వడలు
మిర్చీబజ్జీలు
బిర్యాని
ఆహా! ఏమి రుచి!!
ప్లేటు ఖాళీ చేస్తూ
ఎవరూ చూడకుండా
మరికొన్ని వడ లతో
దంతాలకి పనిచెప్పి

అనారోగ్యం

ఆయాసం అనారోగ్యం
భుక్త ఆయాసం
ఆరోగ్యానికి హానికరం
పరిమితి లేని భోజనం
ఆయాస హేతువు
ఆహారంతో సగం కడుపు నింపి
సగంలో సగం నీటి కోసం
మిగతా సగం వాయువు కోసం
అపుడే సమస్య లేని జీర్ణం.
లేని వాడికి తిండే ఉండదు
వున్న వాడికి తిండే దొరకదు
రాళ్ళు అరిగించుకోగల వయసులో
తిండి కరువు
చచ్చి చెడీ సంపాదనలో పడి
సంపాదిస్తే వచ్చినా మంచి తిండి
అరిగించుకునే శక్తి లేదు
కనువిందు చేసే ఆహారం
చూసి తృప్తి పడమంది
అంతకంటే చేసేది శూన్యం.

-మోటూరి శాంతకుమారి

విందు

నకనకలాడే పొట్టలో
గ్లాసెడు కాఫీ గుటక
పనులకు బస్సులో
ఉరుకులు పరుగులు
బర్డీకొట్టులో
చల్లటి ఇడ్లీ కుక్కి
కుర్చీలో ఆరామ్!
ఓగంటకి
గరం గరం చాయ్ కి సలామ్.
లంచ్ టైం కోసం ఎదురుచూపులు
ఆవురావురని పొట్టలో అరుపులు
పెళ్లిరోజు విందు బహుపసందు
బఫే కి హాజరు
కమ్మని లడ్డూలు
కరకర గారెలు
ఘుమఘుమ జీడిపప్పు
ఇలాయిచీ పాయసం
ఆపై బిర్యానీ.
ఆవురావురని నాలుక తోసే
ఎంచక్కా గుటుక్కున మింగుతూ
కుక్షి సంతోషంతో వెర్రి గంతులు
ఐస్ క్రీంకి కాసింత జాగా
ఆపై కిళ్లీ బిడాయించి
కబుర్లతో ఆరామ్ గా బైఠాయింపు.
అరె!
భుక్తాయాసంతో బొజ్జ మారాం
కదలం అని కాళ్లు బంధాలు
కంటిపై నిద్రాదేవత తొంగి చూస్తే
గుర్రుకొచ్చిన వినాయక విగ్రహం.
కార్తీకంలో
వనభోజనం
తోటలో పసందుభోజనం
పచ్చిక పై నడ్డివాల్చి
గుర్రుపెట్టి నిద్రలోకి
ఆయాసం
భుక్తాయాసం
ఆ మర్నాడు
తిన్నది అరక్క
ఉపవాసం
కార్తీక నక్తం.

-ఎ.రాజ్యశ్రీ

అతి అనర్థదాయకం

దొరికిందని దోసెలు మెక్కితే
పొట్టబరువెక్కి ఆయాసం
మితం తప్పితే
గతి తప్పును
క్షుధా తురాణాం
సరుచిర్ న పక్వం.
వినదగునవ్వరు చెప్పిన
తినదగు కొంచెం కొంచెం
వేగిరపడక
ఇంచుకించుక చూడాలి
కంచానికి హద్దు లేక
కడుపార భుజిస్తే
వాయించవచ్చు మృదంగం.
తప్పదు అరుగు మీద
అటు ఇటు దొర్లడం
అడవిలో మృగాలకు సైతం
తిండిలో నియంత్రణ
మెదడు పెరిగిన జీవులకు
అన్నీ పెరిగి
వక్రబుద్ధి
విరుద్ధ ఆలోచనలు
ఆరోగ్యమే మహాభాగ్యం
అందుకే
ఆలోచించాలి బాగా
మితాహారం ఉత్తమం
యోగా చేస్తే
భోగాల లభ్యం
అజీర్ణప్రాణికి
ఆకలి ఎక్కువై విందులేల?

-కె.కె.తాయారు

వ్యవహారాలకు వరం

కమిటీ మీటింగంటే
అజెండాలు,చర్చలు
నిష్పక్ష నిర్ణయాలు కాదు
భోజన సమయం వరకు
సైట్ సీయింగు
లంచ్ తరువాత మీటింగు
నకనకలాడే సభ్యులకు
మన్ పసందు ఖానా
మీటింగులో ఎక్కువ సమయం
వారి భుక్తమే
భుక్తాయాసంతో చేసేదేమీ లేక
తయారుచేసి ఉంచిన
మినిట్సుకే ఆమోదం.
తినిపించిన వారి వ్యవహారం
భళారే భళా.
ఆడిట్ బృందంతో
బతికి బట్టకట్టాలంటే
వారికి భుక్తాయసం తెప్పించటమే
సముచిత ఉపాయం.
పెళ్ళి బాగా జరిగిందనటానికి
మంత్రాలు, భజంత్రీలు
ఆచార సంప్రదాయాలు ముఖ్యం కాదు,
అతిథుల భుక్తాయాసమే ముఖ్యం
భుక్తాయాస కారణం
రుచులమీద మోహం
ఏదెంత తినాలో
తెలియని అజ్ఞానం
అప్పనంగా దొరికిందని
హద్దుమీరి బొక్కెయ్యటం
బ్రేవుమని తేనుపులు
కదలలేని కాయం
పొర్లి దొర్లటమే తప్ప
మరేమి చెయ్యలేకపోవటం.
తగుదునమ్మా అంటూ
అంతులేని భోక్తవి కావద్దు సోదరా
మితాహారమే సౌఖ్యం, ఆరోగ్యం
భుక్తాయాసం వద్దు
కానేరదు సత్కార్యాలకు
బ్రేవ్, బ్రేవ్...
బ్రేక్, బ్రేక్ అతి భోజనానికి
తినకపోతే నీరసం
తింటే రాయసం
గ్రహించు
ఆచి తూచి భక్షించు.

-రాజప్ప

వాతాపి జీర్ణం

నాకు
భుక్తాయాసం లేదండీ
భగవదనుగ్రహం ఉన్నంతవరకు
అది నాకు రాదండీ
ఎంత తిన్నా
ఇంకా ఖాళీయే
పెట్టేవాళ్ళుండాలేగాని
తినడానికి నేనెప్పుడూ రెడీ
అమ్మాయి పెళ్ళి
అబ్బాయి చదువు
మా ఆవిడకు ఒడ్డాణం
నాకు కొత్తరకం కారు
ఇవన్నీ నాకెలా వస్తాయి!
చెప్పండి...
నేను తింటేనే గదా!.
మీరు చెప్పే భుక్తాయాసం
అన్న కోశానికి సంబంధం
తింటే నిండడం
తినకుంటే ఎండడం
అతిగా తింటే అరగక భుక్తాయాసం
ఇదీ దాని లక్షణం
అది నాకు తెలుసు.
నాది తినే స్వభావం కదండీ..
అందుకే
పానీ పూరీ
చాట్
ఐసుక్రీములయ్యాక
కిళ్ళీ కోసం
నాలుగు వైపులా చూసుకుంటూ
పాన్ కనపడగానే
నాలుగైదు నోట్లో
మాట పెగలకుండా కుక్కుకొని
బొజ్జలో కదలికలు ప్రారంభమైతే
తిన్నది బైటకు వస్తుందేమోనని
వంట్లో బాగులేదని
కొంచమే తినగలిగానని
సంజాయిషీ చెప్పుకుంటూ
చెప్పులు కదలలేక
కిక్కు కొట్టలేక
అల్లరి చేస్తున్నపిల్లలను
గదమాయిస్తూ
ఎలాగో యింటికి దేహం చేరవేత
భుక్తాయాసంతో
కడుపు కోలాహలం
జెల్యూసిల్ తాగినా
ఆగని మంట
పాడు కడుపు
ఏమీ తిననివ్వదనుకుంటూ
భుక్తాయాసంతో
కునుకుపెడితే బాగుండుననుకుంటారు
భోజనప్రియులు
తింటే ఆయాసం
తినకపోతే నీరసం
పొట్ట స్థితి గ్రహించు
నిగ్రహం చూపు
యెంత అవసరమో అంతే తిను
అత్యాశకు పోవద్దు
పొట్టను బాధ పెట్టవద్దు.

-ఆర్. రమాదేవి

అనారోగ్యం

ఆయాసం అనారోగ్యం
భుక్త ఆయాసం
ఆరోగ్యానికి హానికరం
పరిమితి లేని భోజనం
ఆయాస హేతువు
ఆహారంతో సగం కడుపు నింపి
సగంలో సగం నీటి కోసం
మిగతా సగం వాయువు కోసం
అపుడే సమస్య లేని జీర్ణం.
లేని వాడికి తిండే ఉండదు
వున్న వాడికి తిండే దొరకదు
రాళ్ళు అరిగించుకోగల వయసులో
తిండి కరువు
చచ్చి చెడీ సంపాదనలో పడి
సంపాదిస్తే వచ్చినా మంచి తిండి
అరిగించుకునే శక్తి లేదు
కనువిందు చేసే ఆహారం
చూసి తృప్తి పడమంది
అంతకంటే చేసేది శూన్యం.

-మోటూరి శాంతకుమారి

అతి అనర్థదాయకం

అటు ఇటు దొర్లడం
అడవిలో మృగాలకు సైతం
తిండిలో నియంత్రణ
మెదడు పెరిగిన జీవులకు
అన్నీ పెరిగి
వక్రబుద్ధి
విరుద్ధ ఆలోచనలు
ఆరోగ్యమే మహాభాగ్యం
అందుకే
ఆలోచించాలి బాగా
మితాహారం ఉత్తమం
యోగా చేస్తే
భోగాల లభ్యం
అజీర్ణప్రాణికి
ఆకలి ఎక్కువై విందులేల?

-కె.కె.తాయారు

ఎక్కడిది నేడు భుక్తాయాసం?

పండుగ రోజు కూడా
రెండు పూటలా
కడుపు చల్లబరిచే దారీ తెన్నూ
కనిపించని జీవితాలకు
భుక్తి కోసం ఆయాసం తప్ప
భుక్తాయాసమెట్లా ఉంటుంది?.
భారతమ్మ ప్రియ
వ్యవసాయ కుటుంబాలకు గ్రహణం
వలసలు
పట్టణీకరణ
గ్రామాలపై వేటు
అన్నం పెట్టే రైతు
ఆగమై, భారమై.
ప్రభుత్వం
ఎంగిలి చేత్తో విదిలించే
ఏ రకమైన పింఛనూ
కాలే కడుపులు
నింపలేని పరిస్థితి.
ఆకలి తీరినాక కడుపెరుగక
తినువారి కెరుక
భుక్తాయాసం!.
అలాంటివారికే
ఈనోవంటి ముందస్తు చర్యలు.
పరిమితి దాటితే
ఏదైనా అనర్థదాయకం
అందుకే..
కొంత ఖాళీ ఉండగానే
ముగించు నీ భోజనం!.

-ప్రశాంతి రేవూరి

దూరం చేసుకో...

తొలి ఆహారం అమృతం
తర్వాతి ఆహారం భారం
పందిరి విందులు
బంతి భోజనాలు
మితిమీరితే ఆయాసాలు.
కడుపున పడే మధురమైన ఆహారం
అదుపు తప్పితే విహారం
మితాహారమే మంచి అలవాటు
అతి భోజనం అగచాటు.
అసలు అవసరమా
ఈ అపరిమిత ఆశ
తరువాత ఆవేదన
ఆహారం మితంగా తినుకో
భుక్తాయాసం దూరం చేసుకో...

-డా. రమ్యా స్వరూప్

యింట్లో తిండి ఖర్చు దండగని
పిలవని పార్టీకైనా
ఫ్రెండ్లీగా వెళ్ళి లాగించేస్తా
నేను సవ్యసాచిని
రెండు తిండ్లు నాకెరుక
అందుకే
నాకు భుక్తమే కానీ
ఆయాసం తెలియదండీ
వస్తా... వడ్డిస్తున్నారు!
తిని తీరిగ్గా చెప్తా
మిగిలిన భుక్తి సూక్తులు!!.

-డా.సి.వసుంధర

ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్ - నిశ్శబ్ద ఆరోగ్య విపత్తు !

అతి ప్రధానమైన 10 ప్రజారోగ్య సమస్యల్లో "ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్)'' లేదా "ఆంటీ-మైక్రోబియల్ నిరోధకత"ను ఒకటిగా గుర్తించడంతో 2005 నుంచి ఐరాస ప్రతి ఏట 18-24 నవంబర్ రోజుల్లో "వరల్డ్ ఆంటీ-మైక్రోబియల్ అవేర్‌నెస్ వీక్ లేదా "ప్రపంచ ఆంటీ-మైక్రోబియల్ అవగాహన వారం" పాటించుట ఆనవాయితీగా మారింది. బాక్టీరియా, వైరస్, ఫంగీ, పరాన్నజీవులు లాంటి సూక్ష్మజీవులు కలిగించే సాంక్రమిక వ్యాధులను త్వరగా, సమర్థవంతంగా నయం చేయడానికి ఆంటీ-మైక్రోబియల్ ఔషధాలను వాడుట అలవాటు అయ్యింది. కాలానుగుణంగా సూక్ష్మజీవుల్లో వస్తున్న మార్పులతో ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ పట్ల సూక్ష్మజీవులు నిరోధకతను పెంచుకొని, ఆ ఔషధాలకు రోగ కారక సూక్ష్మజీవులు లొంగకుండా మొండికేయడంతో అంటువ్యాధుల చికిత్సలకు అవాంతరాలు ఏర్పడి ప్రాణాంతక స్థితులకు చేరడంతో పాటు మరో "నిశ్శబ్ద విపత్తు" ఏర్పడుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదకర విపత్తు వల్ల ఏడాదికి 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోవడం, ఈ సంఖ్య 2050 వరకు 10 మిలియన్లకు చేరవచ్చని హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఏఎంఆర్ సమస్య ఆసియా, ఆఫ్రికా దేశాల్లోనే 90 శాతం వరకు విస్తరించిందని నిర్ధారణ అవుతున్నది.

ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్ పెరగడానికి కారణాలు:

ఏఎంఆర్ పెరగడానికి ప్రధాన కారణాలుగా విచక్షణారహితంగా అధిక మోతాదులో ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ వాడడం, సురక్షిత నీటి కొరత, పారిశుద్ధ్యం సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత లాంటి అవలక్షణాలతో మానవాళే కాకుండా జంతువులు, వ్యవసాయ పంటలు ప్రమాదంలో పడుతున్నాయి. 2000-15 మధ్య కాలంలో ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ వాడకం 65 శాతం వరకు పెరుగగా, 2030 నాటికి 200 శాతం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. అలాగే 2017-30న మధ్య జంతు చికిత్సలకు వాడే ఆంటీబయోటిక్స్ 12 శాతం పెరగవచ్చనే అశుభ వార్తలు వింటున్నాం.

ప్రపంచ ఆంటీ-మైక్రోబియల్ అవగాహన వారం -2024 థీమ్:

ప్రపంచ ఆంటీ-మైక్రోబియల్ అవగాహన వారం-2024 థీమ్‌గా "ఎడ్యుకేట్, అడ్వకేట్, ఆక్ట్ నౌ" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ఏఎంఆర్ పట్ల అవగాహన కల్పించడానికి పౌరసమాజం, ప్రభుత్వ యంత్రాంగం, వెటర్నరీ విభాగం, రైతులు, ఫార్మసిస్టులు, విద్యావేత్తలు, యువజన సంఘాలు, సీనియర్ సిటిజెన్స్, వ్యవసాయ శాఖల సమన్వయంతో కృషి చేయాల్సి ఉంది. కరోనా విపత్తు సమయంలో అధిక శాతం రోగులకు ఆంటీబయాట్ ఔషధాలను విచక్షణారహితంగా, అధిక మోతాదులో వాడడంతో నేడు దాని దుష్ప్రభావాలు నేడు తీవ్రరూపం దాల్చడం, తీవ్ర అనారోగ్యాలు కలగడంతో పాటు ప్రాణాలు సహితం పోవడం చూస్తున్నాం. గత ఎనిమిది దశాబ్దాలుగా ఆంటీ-మైక్రోబియల్ ఔషధాలను విరివిగా వాడి రోగాలను నయం చేసే ప్రయత్నాలు చేయడంతో ఆ డ్రగ్స్ పట్ల నిరోధకత పెరిగి వాటి ప్రభావం పూర్తిగా తగ్గడం గమనిస్తున్నాం. ఏఎంఆర్ ఫలితంగా సూక్ష్మజీవుల కారణ సాంక్రమిక వ్యాధులకు చికిత్స కష్టం అవుతున్నది.

ఏఎంఆర్ కట్టడి మార్గాలు:

రానున్న రోజుల్లో ఆంటీ-బాక్టీరియల్, ఆంటీబయాటిక్, ఆంటీలైరల్, ఆంటీఫంగల్, ఆంటీపారాసైటిక్స్ లాంటి ఔషధాలు పని చేయకపోవడంతో, వ్యాధుల కట్టడి వైద్యులకు కష్టం కావడంతో మరో ప్రమాదకర సంక్షోభానికి లేదా విపత్తుకు తలుపులు తెరుచుకుంటున్నాయి. ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ పని చేయని యెడల రోగులు/జంతువులు/పంటలు కూడా ప్రభావితం కావడం, పలు సంబంధిత సమస్యలకు దారి తీస్తున్నాయి. వైద్యుల సలహాలు తీసుకోకుండా ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ వాడరాదు. ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్‌ను అదుపు చేయడానికి చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత పాటించడం, సురక్షిత నీరు తాగడం, పరిశుద్ధ ఆహారం తీసుకోవడం, టీకాలు తీసుకోవడం, పరిసరాల పరిశుభ్రత, వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉండడం, సురక్షిత లైంగిక సంబంధాలు కలిగి ఉండడం లాంటి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

ఏఎంఆర్ ప్రతికూల ప్రభావంతో ప్రజలు, పశుసంపద, మత్స్యసంపద, పాడి పరిశ్రమ, ఆక్వాకల్చర్, హార్టికల్చర్, పండ్ల తోటలు, పర్యావరణ వ్యవస్థలు దెబ్బతినే ప్రమాద ఘంటికలు వోగుతున్నాయి. ఆంటీ-మైక్రోబియల్ ఔషధాలను వైద్యులు సూచించినట్లుగా విచక్షణతో వాడడం, మోతాదు మించకపోవడం, ఇతర జాగ్రత్తలను తూచా తప్పకుండా పాటించడం వల్ల ఏఎంఆర్ అదుపు చేయబడి మానవాళి, జంతువులు, పంటల ఆరోగ్యాలు వర్ధిల్లుతాయి.

(24 నలంబర్ వరకు ప్రపంచ ఆంటీ-మైక్రోబియల్ నిరోధకత అవగాహన వారం" సందర్భంగా)

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఆడపిల్లల జోలికి వస్తే ఖబడ్దార్ .. కఠిన చర్యలు తప్పవు: చంద్రబాబు

అమరావతి, నవంబర్ 20:ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్.. ఊరుకునేది లేదు. కఠిన చర్యలు తీసుకుంటాం. డ్రగ్స్ వ్యతిరేకంగా పెద్దఎత్తున ర్యాలీ చేపడతాం. పిల్లలకు కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఎవరైనా భూకబ్జాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నా" అని సీఎం చంద్రబాబు అసెంబ్లీలో అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ధ్యేయంతో ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని, గత ప్రభుత్వ పాలనలో ?ఎంత తవ్వితే అన్ని అక్రమాలు బయటకు వస్తున్నాయి. అప్పులు, తప్పులు, శాపాలు, నేరాలు ఒకదాని వెంట మరొకటి వస్తున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అసెంబ్లీలో బుధవారం రాష్ట్ర బడ్జెట్ పై మాట్లాడుతూ, ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో రాష్ట్రం ఒక వెంటిలేటర్ పై ఉంది. ఈ రాష్ట్రాన్ని బాగు చేయగలరా? అని ప్రశ్నించారు, కానీ నేను పారిపోను. పోరిపోలేను. ఆర్థిక వ్యవస్థల్ని చిన్నాభిన్నం చేశారు. విధ్వంసం చేశారు. అందుకే ప్రజలు విజ్ఞతతో నిర్ణయం తీసుకున్నారు. ఇక ప్రజల కోసమే పని చేస్తాం, సంక్షేమం, అభివృద్ధి కోసం ఒక్కొక్క ఇటుక పేరుస్తున్నాం. ఒక్క రోజులో ఏ పని జరగదు. 162 రోజులు గడిచాయి, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం, అని సీఎం చంద్రబాబు అన్నారు.

ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలూ గాడి తప్పాయి. అధికార యంత్రాంగం గాడి తప్పింది. వీటన్నిటినీ గాడిలో పెడుతున్నాం, అన్ని లెక్కలు తీస్తున్నాం, ఆధారాలు సేకరించాం, రూ.10లక్షల కోట్ల అప్పులు ఉనాయి. అయినా భయపడం అని సీఎం అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో ప్రజల జీవన ప్రణామాలు మెరుగు పరుస్తాం. టీడీపీతోనే సంక్షేమం ఆరంభమైంది. కూడు, గూడు, గుడ్డ అందించాలని రెండు రూపాయలకే కిలో బియ్యం పథకానికి టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పునాది వేస్తే దేశ వ్యాప్తంగా పుడ్ సెక్యూరిటీ అమలు జరుగుతోందన్నారు.

పేదలకు పెన్షన్, రైతులకు రూ.50లకే హార్స్ పవర్ విద్యుత్తు పథకానికి 40 ఏళ్ల కిందటే టీటీడీ నాందీ పలికిందన్నారు. 2014లో 16 వేల కోట్ల లోటు బడ్జెట్ తమ ప్రభుత్వం పని ప్రారంభిస్తే 120 సంక్షేమ పథకాలు ప్రారంభించాం. పించన్లు రూ.4వేలకు పెంచాం. 64 లక్షల మందికి పేదల భరోసా అందజేస్తున్నాం. వికలాంగులకు రూ.6వేలు, అనారోగ్య పీడితులకు రూ.10వేలు, రూ.15 వేలు ఇస్తున్నాం. హర్యానా రూ. 2500లు, తెలంగాణలో రూ. 2016లు ,తమిళనాడులో రూ. 1200లు, యూపీలో రూ. 1000లు చొప్పున పెన్షన్లు ఇస్తున్నారని సీఎం ఇవరించారు. , దేశంలో అతిపెద్ద ఈ సంక్షేమ పథకానికి రూ. 33000 కోట్లు భర్తిప్తున్నామని , ఆర్థిక పరిస్థితిని ఆధారం పేదల కోసం 198 అన్నా క్యాంటీన్లు ప్రారంభించామని, పాతవన్నీ మళ్లీ ప్రారంభిస్తామన్నారు.

ప్రతి నియోజకవర్గంలో అన్నా క్యాంటీన్ పెడతాం. ఇప్పటికే 101 అన్నా క్యాంటీన్ ను పని చేసున్నాయని, వాటి ద్వారా కోటీ 18 లక్షల మంది భోజనం చేశారని వివరించారు.

విజయవాడ లో వరదలొస్తే బాధితులకు ఆదుకునేందుకు ప్రజలే ముందుకు రూ.500 కోట్లు విరాళం ఇచ్చారంటే.. అదీ ప్రభుత్వంపై విశ్వసనీయత అన్నారు. ఆడబిడ్డలకు దీపం 2లో ఉచితంగామూడు సిలిండర్లు ఇస్తాం. 49,40,000 మందికి ఉచిత సిలెండర్లు. రేషన్ కార్డు, ఆధార్ ఉంటే చాలన్నారు. రాష్ట్రంలో 83 లక్షల టన్నుల చెత్త పెరిగింది. అక్టోబర్ నాటికి పూర్తి గా చెత్త తీసే బాధ్యత చేపట్టాం. చెత్తను పన్ను రద్దు చేశాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

లమత్యకార కుటుంబాలను దెబ్బతీసేందుకు 217 జీవో తెచ్చారు. ఆ చెరువులో ఉపాది కల్పించేందుకు ఈ జీవోను రద్దు చేశామన్నారు. గీత కార్మికుల కులవృత్తికి ఆధారంగా 10 శాతం మద్యం షాపులు కేటాయించాం. అర్చకుల జీతాలు..రూ. 15 వేలకు నాయి బ్రాహ్మణుల జీతాలు కు రూ.25 వేలు పెంచామన్నారు. చేనేతకు జీఎస్టీ రద్దు చేశారు. ధాన్యం కొనుగోళ్లల్లో రూ.1640 కోట్లు బకాయి చెల్లించాం. రైతుల ధాన్యం కొనుగోలు.. రైతులు, 440 కోట్లు చెల్లించాం అన్నారు. .అభివృద్ధి చేస్తే ఆదాయం వస్తుంది. ఆదాయంతో సంపద పెరుగుతుంది. ఈ సంపదను ప్రజలకు పంచితే సంక్షేమం అమలు జరుగుతుందన్నారు..

వైవిధ్యమైన కవితల సమాహారం హృదయ విరులు

- కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు నాళేశ్వరం శంకరం

హైదరాబాద్, నవంబర్ 20:భిన్నమైన అంశాలతో , వైవిధ్యమైన కవితలతో కూడినది హృదయ విరులు కవితా సంపుటియని కేంద్ర సాహిత్య అకాడమీ అడ్వైజరీ బోర్డు సభ్యులు, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాళేశ్వరం శంకరం అన్నారు.భవానీ సాహిత్య వేదికపై వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన ఆదివారం రోజున కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో జరిగిన సాహిత్య సభకు ముఖ్య అతిథిగా హాజరై వర్ధమాన కవయిత్రి మాంకాలి సుగుణ రచించిన హృదయ విరులు కవితా సంపుటిని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అంశాలు,దేశభక్తి, అనుబంధాలు, కుటుంబ సంబంధాలతో పాటు కార్మికులు,రైతులు,సైనికులు, ప్రకృతి తదితర అంశాలు కవితా సంపుటిలో చోటు చేసుకున్నాయని,తన మనసులో కలిగిన భావాలను అక్షరాలుగా కూర్చి కవితలుగా అందించిందని అన్నారు.

విశిష్ట అతిథిగా హాజరైన సినీగీత రచయిత,నటులు, గాయకులు తెలుగు విశ్వవిద్యాలయం బంగారు పతక గ్రహీత సాదనాల వేంకటస్వామి నాయుడు మాట్లాడుతూ ప్రగతిశీల భావాలతో, సామాజిక బాధ్యతతో, ప్రకృతి పట్ల ఎనలేని మమకారంతో రాసిన కవితల సమాహారమే హృదయ విరులు అని,కవులు అధ్యయనంతో తమ కవిత్వాన్ని వెరుగువరచుకోవాలని అన్నారు.గౌరవ అతిథులుగా హాజరైన ముల్కనూర్ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ సుగుణ హృదయం నుండి విరిసిన విరులే ఈ కవితలని అన్నారు.తెలంగాణ తెలుగు భాషా సంక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి కిషన్ మాట్లాడుతూ హృదయ విరులు అందరూ చదవాలని కోరుతూ కవయిత్రికి అభినందనలు తెలిపారు.కవయిత్రి పబ్బ జ్యోతిలక్ష్మి ఆహ్వానం పలికిన సభలో నీలగిరి అనిత వున్నతాన్ని సమీక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్,తెరవే ప్రధాన కార్యదర్శి దామరకుంట శంకరయ్య, ప్రముఖ కథా రచయిత బి.వి.యన్.స్వామి,ముదుగంటి సుధాకర్ రెడ్డి,బాల సాహితీవేత్త పెందోట వెంకటేశ్వర్లు,డా.ఏదునూరి వెంకటేశ్వర్లు,బోయిని సంపత్,రాము ఇటికాల్, జనగాని యుగంధర్,కోరుకంటి శశి కిరణ్మయి, యోగాచార్య సంపత్ కుమార్,పాకరాంవోవాన్,తడిగొప్పుల కుమారస్వామి,వెల్ముల జయపాల్ రెడ్డి,కసిరెడ్డి జలంధర్ రెడ్డి,మానుపాటి రాజయ్య,మాసం సీమ,పెద్దిరాజు సత్యనారాయణ రాజు,నడిమెట్ల రామయ్య,రాపర్తి వెంకటేశ్వర్లు కవయిత్రి సోదరులు బాపు,బంధు మిత్రులు హాజరయ్యారు.

స్కూల్ బస్సును ఢీ కొట్టిన ట్రాక్టర్.. ఐదుగురు విద్యార్థులకు గాయాలు

నాగర్‌కర్నూల్, నవంబర్ 20: నాగర్‌కర్నూల్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. స్కూల్ బస్ బోల్తా పడటంతో విద్యార్థుల కుగయాయలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. బిజినేపల్లి మండలానికి చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు 20 మంది విద్యార్థులతో స్కూల్‌కు వెళ్తుండగా.. ట్రాక్టర్ ఢీ కొట్టడంతో పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

ఘంటారవం

మాటలు మనసుకు
ఊరటనిస్తాయి
మాటలే మనసును
బీటలువారుస్తాయి.

నిన్ను నీవే నిర్లక్ష్యం
చేసుకుంటే ఎలా
నీకన్నా ముఖ్యం
నీకెవరూ కాదు కదా.

మనసులోని మలినాలు
తొలగనీ
పున్నమి వెన్నెలలా
వెలగనీ.

అంతర్బుద్ధి ఆదేశాలను
ఆచరించు
అవి ఆత్మసందేశాలని
గ్రహించు.

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

శ్రీ కొమఱ్ఱాజు వెంకట మోహనరావు, పద్మావతీదేవి గార్ల స్మారకంగా
విశాలాక్షి
సాహిత్య మాస పత్రిక
మినీ హాస్యకథల పోటీ
నిర్వహిస్తోంది
రూ. 15,000/-ల బహుమతులు
ఒక్కో కథకు రూ.1,000/- చొప్పున 15 కథలకు బహుమతులు
● మూసపోసిన, తిరగరాసిన కథలు కాకుండా అందరినీ ఆకట్టుకొనే నూతన ఒరవడిలో ఉండే కథలకు ప్రాధాన్యత
● డి.టి.పి. అయితే 2 పేజీలు, చేతివ్రాతలో 3 పేజీలు మించరాదు
మంచికథలకు నిడివి విషయంలో కాస్త వెసులుబాటు ఉంటుంది
● ఒకరు ఒక కథ మాత్రమే పంపాలి
● హామీపత్రం మీద మాత్రమే రచయితల పేర్లు, ఫోన్ నంబర్లు ఉండాలి - కథల మీద రచయితల పేర్లు ఉండరాదు - జిరాక్స్ ప్రతులను పంపరాదు
● ఈ-మెయిల్, వాట్సాప్‌లలో కథలు పంపితే స్వీకరించబడవు - పోస్ట్ లేదా కొరియర్ ద్వారానే పంపాలి
ఇతర దేశాల వారికి మాత్రమే ఈ-మెయిల్‌లో కథలు పంపేందుకు అనుమతి
● బహ